ప్రజాశక్తి

గురువారం 11 జనవరి 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



సమ్మె 30 రోజులు పూర్తయిన సందర్భంగా విజయవాడలో 30 సంఖ్యను సూచిస్తూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు; మచిలీపట్నంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

(వార్తలు లోపలి పేజీల్లో)



అంగన్వాడీల వినూత్న నిరసనలు

(వార్తలు లోపలి పేజీల్లో)



సమ్మెలో భాగంగా విజయవాడ ధర్నా చౌక్‌లో ఒంటికి చెట్ల ఆకులు చుట్టుకుని అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

తాత్కాలికంగా మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ

జంపింగ్ జిలానీలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

'ప్రధాన రాజకీయపార్టీల నేతల్లో జంప్ జిలానీలు ఎక్కువయ్యారు. ఒక పార్టీలో గెలిచి నియోజకవర్గ అభివృద్ధి పేరుతో అధికార పార్టీలోకి జంప్ చేసిన నేతలు కొందరుంటే...వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ టికెట్ గల్లంతవుతుందని తెలిసి మరో పార్టీలోకి జంప్ కావడానికి సిద్ధపడుతున్న నేతలు మరికొందరు. ఈనేపథ్యంలోనే సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఉమ్మడి కృష్ణాజిల్లాలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. కొందరు నాయకులు ఏరోజు ఏ కండువా కప్పుకుని తిరుగుతారో తెలుసుకోవడం కష్టంగా మారింది. ప్రధాన రాజకీయపార్టీలు ఆయారాంలు... గయారాంల లెక్కలతో కుస్తీ పడుతున్నాయి. ఒక పార్టీలో ఉంటూ మరోపార్టీపై మాటలు తూటాలు పేల్చిన నేతలే మరోపార్టీలోకి వెళ్లి అధినేతలకు పూల బాణాలు విసరడానికి సిద్ధపడుతున్నారు. పార్టీలు మారడానికి గల కారణాలను ప్రజలకు వివరించేందుకు ప్రణాళికలు సిద్ధం



చేసుకుంటున్నారు.

విజయవాడ ఎంపిగా వరుసగా రెండుసార్లు గెలుపొందిన కేశినేని శ్రీనివాస్ (నాని) బుధవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డిని కలిశారు. తర్వలో ఆయన అధికారికంగా వైసిపిలో చేరే అవకాశం ఉంది. నెల రోజుల ముందు వరకు వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు గుప్పించిన ఆయనకు వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయవాడ ఎంపి టికెట్‌ను నిరాకరించడంతోపాటు... పుండుపై కారం జల్లిన చందంగా ఆయన సోదరుడు కేశినేని చిన్నికి టికెట్ ఇచ్చేందుకు సిద్ధపడడాన్ని అవమానంగా భావించారు. దీంతో నాని వైసిపి కండువా కప్పుకునేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు వైసిపికి చెందిన పెనమలూరు ఎంఎల్ఎ కొలుసు పార్థసారథి త్వరలో టిడిపి తీర్థం పుచ్చుకుంటారనే వార్తలు వస్తున్నాయి. చంద్రబాబు సమక్షంలో ఆయన టిడిపిలో చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వైసిపి అధిష్టానం ఆయనను బుజ్జగించేందుకు మూడుసార్లు ప్రయత్నించినా ఆయన అలకవీడనట్లు తెలిసింది. బుధవారం స్వయానా ముఖ్యమంత్రి జగన్‌ను కలిసినా ఆయన నిర్ణయంతో మార్పురాలేదని తెలిసింది. కొద్ది నెలల ముందు వరకు వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ (మిగతా 6లో)

టిడిపిలో ఎన్నో అవమానాలు భరించి బయటకొచ్చా : ఎంపి కేశినేని

సిఎం జగన్‌తో భేటీ

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి, విజయవాడ : విజయవాడ అంటే తనకు ఎంతో ప్రేమని, చంద్రబాబు మోసగాడడని తెలిసి కూడా నియోజకవర్గం కోసమే టిడిపిలో ఇంతకాలం ఉన్నానని ఎంపీ కేశినేని నాని అన్నారు. ఎన్నో అవమానాల్ని ఓర్చుకున్న తర్వాత ఇప్పుడు బయటకు వచ్చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇప్పుడు పేదలకు అండగా ఉన్న సీఎం జగన్ వెంట ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడితో ప్రెస్‌మీట్ పెట్టించి తనను తిట్టించారని ఆవేదన (మిగతా 6లో)



సిఎం జగన్మోహనరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపి కేశినేని, చిత్రంలో అయోధ్యరామిరెడ్డి, అరుణ్‌కుమార్, వెలంపల్లి, అవినాష్

కేశినేని వైసిపి కోవర్టు : బుద్దా

ప్రజాశక్తి-వన్‌టౌన్ : ఎంపి కేశినేని నాని వైసిపి కోవర్టు అని టిడిపి నాయకులు , మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ క్యారెక్టర్ లెస్ కేశినేని నాని ఏదేదో మాట్లాడటం మంచిది కాదన్నారు. కేశినేని నానిని తిట్టాలని తనను చంద్రబాబు ఆదేశించలేదన్నారు. విజయసాయితో కేశినేని నానికి ఎప్పటి నుంచో పరిచయం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో (మిగతా 6లో)



రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

అందరూ కుటుంబ సభ్యులే

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఇబ్రహీంపట్నం- జగదల్ పూర్ జాతీయ రహదారిపై ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం రామచంద్రా పురం గ్రామ సమీపంఓల బుధవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....



గంపలగూడెం మండలం వినగడప గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా (35), షేక్ దర్గా (55), షేక్ నాగుల్ మీరా (40) మోటార్ బైక్‌పై మైలవరం వైపు వెళుతున్నారు. మైలవరం వైపు నుండి తిరువూరు వైపు వెళుతున్న టిప్పర్ లారీ రామచంద్రాపురం గ్రామ సమీపాన ఎదురుగా ఢీకొనడంతో బైక్‌పై ఉన్న ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. వీరిలో ఇద్దరు నాగుల్ మీరాలు బావబావ మరదలు. షేక్ దర్గా వారికి నాయనమ్మ అవుతుంది. షేక్ దర్గాది చిత్తూరు జిల్లా మదనపల్లి కాగా, వినగడప గ్రామ కోడలుగా గుర్తించారు. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకొని మతదేహాలకు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆర్.అంకారావు తెలిపారు.





భూసర్వేకు సిబ్బంది కొరత

- క్షేత్ర స్థాయి పనులు, పర్యవేక్షణపై ప్రభావం
- అర్ధరాత్రి వరకు విధుల్లో గ్రామ సర్వేయర్లు
- ప్రభుత్వ పనుల కారణంగా తగ్గిన రెవెన్యూ సిబ్బంది సహకారం
- మూడో దశ కింద 100 గ్రామాల్లో సర్వే ప్రక్రియ

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

భూముల రీసర్వే ప్రక్రియకు అధికారుల కొరత నెలకొంది. ఈ కొరతకుతోడు రెవెన్యూ సిబ్బంది సహకరించకపోవడం, జిల్లా కార్యాలయంలో పర్యవేక్షణకు సరైన సిబ్బంది లేకపోవడం వంటి సమస్యలు కూడా వెన్నాడుతున్నాయి. దీంతో అటు క్షేత్ర స్థాయిలోను, ఇటు జిల్లా కార్యాలయంలోనూ పని ఒత్తిడితో సర్వేయర్లు సతమతమవుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 129 గ్రామాల్లో భూ రీ సర్వే చేపట్టాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియను మూడు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం మూడో దశ భూముల రీసర్వే నడుస్తోంది. జిల్లావ్యాప్తంగా 16 మండలాల పరిధిలోని 100 గ్రామాల్లో ఈ సర్వే పనులు జరుగుతున్నాయి. మొదటి దశ కింద నందిగామ, తిరువూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 14 గ్రామాల్లోనూ, రెండో దశ కింద నందిగామ, విజయవాడ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 15 గ్రామాల్లోనూ భూ సర్వే పనులు చేపట్టారు. అయితే సర్వే ప్రక్రియ ప్రారంభం నుండీ సిబ్బంది కొతర వంటి సమస్యలు వెన్నాడుతూనే ఉన్నాయి. తొలి రెండు దశల సర్వే ప్రక్రియలో తక్కువ గ్రామాలు ఎంపిక కావడం వల్ల పెద్దగా ప్రభావం చూపలేదు. మూడో దశ కింద 100 గ్రామాల్లో భూసర్వే చేట్టాల్సి రావడంతో సిబ్బంది కొరత ప్రభావం పనులపై పడుతోంది.

భూసర్వే ప్రక్రియ నిమిత్తం ప్రతి రెవెన్యూ డివిజన్‌కు సర్వే విభాగానికి సంబంధించి ఇద్దరు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు (డిఐ) ఉండాలి. అలాగే ప్రతి మూడు మండలాలకు ఒక్కో ఇన్‌స్పెక్టర్ చొప్పున ఉండాలి. కానీ ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరు మాత్రమే ఉన్నారు. దీనికితోడు (మిగతా 6లో)




విజయవాడలో...


జగ్గయ్యపేటలో...


నందిగామలో...


తిరువూరులో...


భవానీపురంలో...

కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-విజయవాడ: సమస్యలు పరిష్కరించాలని విజయవాడ ధర్నాచౌక్‌లో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 15వ రోజుకు చేరింది. కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ కార్మికులు చేసిన నినాదాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమానికి ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానుద్దేశించి ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రూ. 21 వేల వేతనంతో పాటు ఒక నెల బోనస్, ఇంజినీరింగ్ కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న వేతనాలతో పాటు ఆరేడు వేలు పెంచాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాధ్, యూనియన్ నాయకులు టి తిరుపతమ్మ, మార్తమ్మ, గార్లపాటి లక్ష్మీ, టి ప్రవీణ్, నాగరాజు, మహేష్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, ఎఐటియుసి నగర అధ్యక్ష, కార్యదర్శులు కెఆర్ ఆంజనేయులు, ఎం సాంబశివరావు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మున్సిపల్ వర్కర్లు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. మున్సిపల్ కార్మికులకు అంగన్వాడీలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి చిల్లకల్లు ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు టి మధు కుమారి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ కమల, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాము, అంగన్వాడి వర్కర్లు మనీ, షేక్ హసీనా, నాగరాణి, లక్ష్మి, ఉమా, ప్రజా సంఘాల నాయకులు కోటా కష్ణ రావేళ్ళ శేషు, మున్సిపల్ వర్కర్లు ఎలకమ్మ, మార్తమ్మ, వి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కార్మికుల సమ్మెకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ సుప్రజ, ఉమాదేవి, రత్నకుమారి హాజరై మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యదర్శి టి సూరి బాబు, నాయకులు దేవుళ్ళ, రమణ,సురేష్,లక్ష్మయ్య, కృష్ణ, మణికంఠ ,సింహాచలం, శ్రీను నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామలో మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై నిరసన తెలిపారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్, నందిగామ కమిటీ కార్యదర్శి దసవరపు సైదా, సలికేటి నరేష్, మాణిక్యం, పిచ్చియ్య, నాగరాజు, రూత్తమ్మ, బేబీ, తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరులో అతుత్సాహం ప్రదర్శించి సచివాయం ఉద్యోగులతో, వాలంటీర్లలతో కలిసి 9వ వార్డు కౌన్సిలర్ ఎం.దుర్గారావు చేయిస్తున్న పారిశుధ్య పనులను మున్సిపల్ కార్మికులు అడ్డుకున్నారు. రోడ్డుపై కూర్చుని ఆందోళన చేశారు. సిఐటియు మండల కార్యదర్శి బి. వెంకటేశ్వరరావును పోలీసులు అరెస్టు చేశారు. కొద్దిసేపటి తరువాత విడుదల చేశారు. **వన్‌టౌన్:** సితార సెంటర్ నుండి బైపాస్ రోడ్డు మీదుగా చర్చి సెంటర్, భవానీపురం తదితర ప్రాంతాలలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోయి సత్తిబాబు, సిఐటియు నాయకులు వి. సాంబులు, లక్ష్మి, కొండ, దుర్గారావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అల్లుడు, తెలుగుదేశం యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర జన్మదినం



సందర్భంగా తెలుగుదేశం నాయకులు పేరాబత్తుల రమణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాకప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ మంచి మనసున్న రవీంద్ర నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పేరాబత్తుల రమణ వెంట పలువురు 48వ డివిజన్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు వచ్చి రవీంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.

26 అంశాలు ఆమోదం

ప్రజాశక్తి-విజయవాడ: భవానీ దీక్షల విరమణ సమయములో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించడానికి అవుతున్న రూ.21 లక్షలు జనరల్ ఫండ్ నుంచి ఖర్చు చేసే అంశాన్ని ర్యాటిఫై చేస్తూ స్థాయి సంఘం నిర్ణయం తీసుకుంది. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్థాయి సంఘం సమావేశం జరిగింది. 27 అంశాలతో కూడిన స్థాయి సంఘం అజెండాలోని పలు అంశాలను ర్యాటిఫై చేయగా, మరికొన్ని అంశాలను ఆమోదిస్తూ సమావేశం నిర్ణయం తీసుకుంది. కేవలం ఒక అంశాన్ని తిరస్కరించారు. వాంబేకాలనీ "డి" బ్లాక్ కళ్యాణమండపం మూడు సంవత్సరాల లీజుకిచ్చే అంశాన్ని తిరస్కరిస్తూ టెండర్‌ను రద్దు చేస్తూ స్థాయి సంఘం నిర్ణయం చేసింది. ఇదే అంశంనకు సంబంధించి గత ఏడాది నవంబర్ 16, అలాగే డిశంబర్ 15న ...రెండు సార్లు స్థాయి సంఘం సమావేశంలో కూడా వచ్చిన ఈ అంశానికి సంబంధించి వాయిదాపడింది. రూ.12.86 లక్షల మేర చెల్లించు పద్దతిపై మూడు సంవత్సరాల పాటు లీజుకిచ్చే అంశాన్ని ఏకంగా టెండర్‌ను రద్దు చేస్తూ సమావేశం నిర్ణయం చేసింది. ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు జరిగిన భవానీ దీక్షల విరమణకు రెండు విడతలుగా పెట్టిన మొత్తం 800 మంది కార్మికులకు రూ. 33.60 లక్షలు మేర జనరల్‌ఫండ్ నుంచి ఖర్చు చేసే విధంగా సమావేశం ర్యాటిఫై చేసింది. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులు తాటిపర్తి కొండారెడ్డి, జి నరేంద్ర రాఘవ, ఎం రాజేష్, బంకా శకుంతలాదేవి, ఎం మాధురి, ఎసిజి కె శకుంతల, చీఫ్ ఇంజినీర్ ఎం ప్రభాకరరావు, విఎంసి సెక్రటరీ కె వసంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

14న చదరంగం పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన పటమట ఫన్‌టైమ్స్ క్లబ్ నందు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ మందుల రాజీవ్ తెలిపారు. పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం పటమటలోని ఫన్‌టైమ్స్ క్లబ్‌నందు ఆవిష్కరించారు. అనంతరం రాజీవ్ మాట్లాడుతూ ఈపోటీలలో గెలుపొందిన వారికి రు. 70వేల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఇంటర్నేషనల్ చదరంగం క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. పోటీలకు సంబంధించిన వివరాలకు 903030 8811 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫన్‌టైమ్స్ క్లబ్ సెక్రటరీ కిలారు వెంకట శివాజీ, కోశాధికారి ముప్పవరపు సతీష్‌భాబు, టోర్నమెంట్ డైరెక్టర్ మందుల అనిత, పాల్గొన్నారు.

సన్మిత్ ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో సిఎన్జీ ప్లాంట్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, పెట్రోలియం ఉత్పత్తులులో అగ్రగామిగా ఉన్న సన్మిత్ ఇన్‌ఫ్రా సంస్థ త్వరలో బయో సిఎన్జీ ప్లాంట్ ప్రారంభించనుందని సంస్థ ఇన్‌ఛార్జి కె.ఎస్.రావు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. కంపెనీ రానున్న కాలంలో కార్యకలాపాలను విస్తరించనుందని ఇందులో భాగంగానే సిఎన్జీ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్నామని తెలిపారు.

గౌరీశంకర్‌కు పరామర్శ

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 47 డివిజన్ జనసేన నాయకుడు వేంపల్లి గౌరీ శంకర్ మీద వైసిపి కార్పొరేటర్,వాళ్ల కుటుంబం సభ్యులు చేసిన దాడిని తెలుగుదేశం పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ ఖండించారు. బుధవారం గౌరీశంకర్‌ను కలసిన బేగ్ జనసేన, టిడిపి పార్టీ కుటుంబం సభ్యులు అందరూ మీతో ఉన్నారని, మేమంతా ఉన్నాం నువ్వు ధైర్యంగా ఉండు అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా కార్యాలయకార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ,జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేతన సవరణ చర్చలు వెంటనే ప్రారంభించాలి

ఎల్‌ఐసిలో గంట పాటు వాకౌట్ సమ్మె

ప్రజాశక్తి-విజయవాడ: 18 నెలలుగా బకాయిపడిన వేతన సవరణ చర్చలు వెంటనే ప్రారంభించాలని ఎల్‌ఐసి ఉద్యోగులు, అధికారులు, పెన్షనర్లు, కేంద్ర ప్రభుత్వాన్ని, ఎల్ఐసి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బుధవారం భోజన విరామానికి ముందు ఒక గంట వాకౌట్ సమ్మెను నిర్వహించారు. స్థానిక భవానిపురం ఎల్‌ఐసి కార్యాలయం వద్ద దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా ప్రదర్శన నిర్వహించారు. సమ్మెలో పాల్గొన్న ఉద్యోగ అధికార సంఘాల నేతలు మాట్లాడుతూ 2022 ఆగస్టు నాటికి ఎల్‌ఐసి లో వేతన సవరణ జరగాల్సి ఉందని చెప్పారు యాజమాన్యానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు కనీసం చర్చలకు కూడా పిలవలేదని తెలియజేశారు ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతనాలను సవరిస్తారన్నారు. ప్రపంచ అగ్రగామి సంస్థగా ఉన్న ఎల్ఐసి ఎదుగుదలలో ఉద్యోగుల అధికారుల పాత్ర గణనీయమైనదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసి ఉద్యోగ సంఘ నాయకులు ఎన్ఎంకే ప్రసాద్ సి హెచ్ రాజశేఖర్ డి వాసు వి ఎస్ సాయి గుర్రం శ్రీనివాస్ అధికారుల సంఘం నాయకులు కే మురళీకష్ణ ఎస్ చంద్రమౌళిడెవలప్మెంట్ ఆఫీసర్ల నాయకులు కేకేఎస్ శ్రీనివాస్ పెన్షనర్ల నాయకులు కె.బి శంకర్ పాల్గొన్నారు.



హోరాహోరీగా టెన్నిస్ పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: నగరంలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జరుగుతున్న ఎస్.వి. రామయ్య మెమోరియల్ ఐటిఎఫ్ టెన్నిస్ పోటీలు హెూరా హెూరీగా జరుగుతున్నాయి. వివిధ ఏజ్ కేటగిరిలో ఫైనల్స్, సెమి ఫైనల్స్ పోటీలు బుధవారం జరిగాయి. ఫైనల్స్ ఈనెల 11వ తేదీన జరుగుతాయని నిర్వాహకులు తెలియచేశారు. మెన్స్ సింగిల్స్ 65 ప్లస్ ఏజ్ కేటగిరిలో ఫైనల్స్‌లో ఆశిష్ సేన్ 6-1, 6-0 పాయింట్లతో వీర వెంకట సత్యనారాయణపై విజయం సాధించాడు. 75 ప్లస్ కేటగిరిలో వెంకటాచలం 6-1,6-1 తేడాతో ఫ్రాన్సిస్‌పై విజయం సాధించాడు. 55 ప్లస్ కేటగిరిలో సెమి ఫైనల్స్‌లో తులసీ వెంకట రామ్ కుమార్ 6-3, 6-0 పాయింట్లతో కాకుమాను శ్రీనివాసరావుపై విజయం సాధించాడు. గురువారం ఫైనల్స్ పోటీలతో పాటు సాయంత్రం జరిగే ముగింపు కార్యక్రమకంలో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

దుర్గమ్మ సన్నిధికి హరిదాసులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి కృష్ణ ధర్మ పరిరక్షణ సమితి, పశ్చిమ గోదావరి జిల్లా వారు -ధనుర్మాసం సందర్భంగా దేవాదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ మరియు సుమారు 650 మంది హరిదాసులు సనాతన హిందూ ధర్మ ప్రచారం చేస్తూ, ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ అనంతరం బుధవారం శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధికి చేరుకుని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించి వేదపండితులచే వేద ఆశీర్వచనం, ప్రసాదం అందజేశారు. వీరితో పలువురు స్వామీజీలు, ఆధ్యాత్మిక వేత్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.


ఎలక్షన్ కమిషనర్లకు అమ్మవారి చిత్రపటం, అందజేస్తున్న కలెక్టర్

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానానికి రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్, మాజీ మంత్రి గుడివాడ శాసనసభ్యులు కొడాలి వెంకటేశ్వరరావు (నాని) దంపతులు బుధవారం వచ్చారు. ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ కెవిఎస్ కోటేశ్వరరావు స్వాగతం పలికి, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, కార్యనిర్వాహక ఇంజినీర్ వారు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అలాగే కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు అనూప్ చంద్ర పాండే, అరుణ్ గోయల్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా, జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి'

ప్రజాశక్తి-వన్‌టౌన్: పర్యావరణ పరిరక్షణకు అందరు పాటుపడాలని స్థిక్‌హాబ్ ఈవీ సొల్యూషన్స్ డైరెక్టర్ లక్కిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ వాహనాల పరిశ్రమలోని వివిధ పురోగతులు, సవాళ్లు అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన లక్కిరెడ్డి గోపాలరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు సంప్రదాయేతర ఇంధన వనరుల ఆవశ్యకతను అందరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు, విభాగాధిపతి ఆర్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనతోనే దేశాభివృద్ధి సాధ్యం

- కేంద్ర మంత్రి శ్రీపాద యశోనాయక్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా): భారత్ ను 2047 సం.నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దాలని ప్రధాని నరేంద్ర మోడీ కల అని కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ జలమార్గాలు పర్యాటక శాఖ మంత్రి శ్రీపాద యశోనాయక్ పేర్కొన్నారు. బుధవారం పామర్రు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వికసితభారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు గ్రామాల్లో పేద ప్రజలు అందరికీ తెలియజేసి వాటి లబ్ధి పొందేలా చేయడానికి భారత్ సంకల్ప యాత్రను ప్రభుత్వం చేపట్టిందన్నారు.



వికసిత్ భారత్ పోస్టర్ విడుదల చేస్తున్న కేంద్ర మంత్రి

జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, సంకల్ప యాత్ర జిల్లా ప్రభారి(ఇంచార్జ్) కేంద్ర ఐఏఎస్ అధికారి ఎం. రామచంద్రుడు, జిల్లా పంచాయతీ అధికారి, ఈ కార్యక్రమం నోడల్ అధికారి ఎస్ వి. నాగేశ్వర నాయక్, ఉయ్యూరు ఆర్డిఓ డి రాజు, డియంహెచ్ఓ డా. గీత బాయి తదితరులు పాల్గొన్నారు.ప్రజాశక్తి-కోడూరు : జిల్లా పంచాయతీ అధికారి, కార్యక్రమం నోడల్ అధికారి నాగేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో అవనిగడ్డ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన కోడూరు టిటిడి కళ్యాణ మండపం ప్రాంగణంలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీపాద యశోనాయక్ పాల్గొని డ్రోన్ ద్వారా పంట పొలాలకు మందులు వెదజల్లే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ధాన్యాలు కూరగాయల ప్రదర్శన చక్రాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా పీఎంజేఏవై ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు, పీఎం ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు లబ్దిదారులకు మంత్రి పంపిణీ చేశారు. జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వెంకటరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. సతీష్, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి సత్యనారాయణ, సర్పంచ్ వెన్నా షైనీ పాల్గొన్నారు.



ఉయ్యూరులో సంక్రాంతి సంబరాలు

పలుచోట్ల సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య మరియు చెరకు రైతుల సిద్ధార్థ కళాశాల తెలుగు, సాంస్కృతిక శాఖలు, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు. సుధీర్ టింబర్డిపో అధినేత నూకల వెంకట సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై ప లైలు, పట్టణాల్లో జరిగే సంక్రాంతి పండుగ విశిష్టత, సంప్రదాయాలు తెలి యజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్, క ళాశాల ప్రిన్సిపాల్ వి శ్రీరామ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జూని యర్ కళాశాల డైరెక్టర్ వినయ్కుమార్ పాల్గొని పండుగ ముందస్తు శుభాకాంక్షలు తెలి యజేశారు. ప్రజాశక్తి-బంటుమిల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబురాల వేడుకలు అంబరాలను అంటినాయి. ముఖ్యంగా కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్రావు కనుమెరుగు అవుతున్న సంప్రదాయాలను ఇనాటి పిల్లలకు సంక్రాంతి విశిష్టతలు, భోగి, పండుగ, కనుము గురుంచి తెలియజేశారు. అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంప్రదాయబద్ధంగా పొంగళ్ళు వండి పండుగ నిర్వహించగా విద్యార్థులు రంగవల్లులతో కళాశాల ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగుజాతి సంప్రదాయాల పండుగల్లో సంక్రాంతి కూడా ఒక ముఖ్యమైన పండుగ అని చెప్పి దాని విశిష్ట త గురించి వివరించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాశక్తి-చల్లపల్లి : శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ విజయ జూనియర్ కాలేజ్లో సంక్రాంతి సంతోషాల సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి అంటేనే సంబరాలయం అని ప్రిన్సిపాల్ రమేష్ బాబు అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి కనుల విందు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చల్లపల్లి ఎస్సై చిన్న బాబు సంక్రాంతి పండుగ విశేషాలను వివరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ న్యాయవాది ద్వారకానాథ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాల పొంగళ్ళతో లక్ష్మీ పూజ, గోమాత పూజ, గంగిరెద్దుల విన్యాసాలు, పొట్టేళ్ల పోటీలు, కోడిపుంజుల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. సెక్రటరీ స్పాండెంట్ యద్లగడ్డ శివప్రసాద్ దంపతులు, శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ పెమ్మసాని రమేష్ బాబు, విజయ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రహీం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

108 ఉద్యోగుల సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా): 108 ఉద్యోగులకు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదంటే ఈ నెల 22 నుండి సమ్మె చేపడతామని 108 ఉద్యోగ సంఘ నాయకులు బుధవారం జిల్లా కలక్టర్ కార్యాలయ అధికారులకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతా బాయి కి సమ్మె నోటీస్ లు అందజేశారు. ఈ డిమాండ్స్ పరిష్కరించని పక్షంలో ఈ నెల 11వ తేది నుండి 22వ తేదీ వరకు వివిధ రూపాల్లో విజ్ఞప్తులు, నిరసనలు తెలియజేస్తామన్నారు. అప్పటికి ముఖ్య మంత్రి స్పందించకుంటే 22వ తేదీ నుండి సమ్మె లోకి వెళ్తామన్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో సంఘ జిల్లా అధ్యక్షులు సి హెచ్. రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం . అమలేశ్వరరావు, ఆర్ ఎం. సుభాని లు ఉన్నారు.



సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

పలుచోట్ల 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగు దేశం పార్టీ గుడివాడ నియోజకవర్గం ఇన్చార్జ్ వెనిగండ్ల రాము గుడ్లవల్లేరు మండలం చిత్రం, పెంజెండ్ర గ్రామాలలో కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మండల టీడీపి అధ్యక్షులు కొసరాజు బాపయ్యచౌదరిలు వెనిగండ్ల రాముతో పాటు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సెక్రెటరీ పేర్ని జగన్, సందు పవన్, టిడిపి నాయకులు పోలవరపు వెంకట్రావు, జంగ మోహనరావు, బొప్పన శివప్రసాద్, రామారావు, పొట్లూరి రవికుమార్, పిచ్చేశ్వరరావు, తోట మల్లి తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ లోని ఒకటో వార్డు సింహాద్రి కాలనీ మండలి నగర్లలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్ ఆధ్వర్యంలో టిడిపి జనసేన కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఉమ్మడి మినీ మేనిఫెస్టో హామీలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, పార్టీ నాయకులు బండే రాఘవ, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, మండలి రామ్మోహన్రావు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో మండల స్థాయి ఆటల పోటీలను ఎమ్మెల్యే రమేష్ బాబు బుధవారం ప్రారంభించారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైసిపి రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి గాజుల జైగోపాల్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ అన్నారు. బుధవారం పమిడిముక్కల ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలు ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారి ఎస్ శ్రీనివాస్, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య ,కంబపు రాంబాబు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : సత్తా కలిగిన క్రీడా కారులకు సరైన అవకాశం ఆడుదాం ఆంధ్రా అని గన్నవరం యంపిపి అనగాని రవి అన్నారు. బుధవారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రారంభమైన మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడలను ముఖ్య అతిథిగా ప్రారంభించి అనంతరం మాట్లాడారు. సభకు గన్నవరం యంపిడిఓ సత్యకుమార్ అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు ఎండి గౌసాని, గన్నవరం సర్పంచ్ నిడమర్రు సౌజన్య, కెవిఆర్ కిషోర్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-చల్లపల్లి : సంక్రాంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆహ్లదకరంగా క్రీడల్లో పాల్గొనేందుకు ఆడుదాం ఆంధ్ర పోటీలు ఏర్పాటు చేసినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. చల్లపల్లిలో మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలను శ్రానిక ఎస్ఆర్ వై ఎస్ పి జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభం చారు. షైడి పాముల కృష్ణకుమారి. పురిటి గడ్డ సర్పంచ్ మాతంగి రమ్య, స్టేట్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ డైరెక్టర్ మేరుగ ఝాన్సీ రాణి, పంచాయతీ ఈవో పేర్ని మాధవేంద్రరావు, వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .

కనీస వసతులు కరవు

ప్రజాశక్తి ఉయ్యూరు : ఆడుదాం ఆంధ్రకు ఉయ్యూరులో కనీస వసతులు లేక క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉయ్యూరు నగర పంచాయతీ, మండలపరిధిలో మండలస్థాయిలో ఆడుదాం ఆధ్ర క్రీడా పోటీల్లో భాగంగా ఏజీఅండ్ఎస్ కళాశాలలో బుధవారం బాలురకు కబడ్డీ పోటీలు ప్రారంభించారు. క్రీడాకారులకు తాగేందుకు నీరు కూడా ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలం కావడంతో క్రీడాకారులతో పాటు ఆటలు ఆడించే ఉద్యోగులు, సిబ్బంది అసౌకర్యానికి గురయ్యారు.

రూ.2.50 లక్షల నగదు సీజ్



ప్రజాశక్తి-బంటుమిల్లి : రాబోయే సార్వత్రిక ఎన్నికల సంద ర్భంగా పెడన సర్కిల్ ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా సూచనల మేరకు బంటుమిల్లి ఎస్ఐ ఎ. పైడిబాబు తన సిబ్బందితో పెందుర్రు గ్రామంలో వాహనాలు తనిఖీ చేయుచుండగా సరైన పత్రాలు లేకుండా కారులో తరలిస్తున్న రెండు లక్షల 50 వేల రూపాయలు సీజ్ చేశారు. ప్రజలందరూ నగదును తీసుకుని వెళ్లేటప్పుడు సంబంధించిన పత్రాలు, బిల్లులు కచ్చితంగా కలిగి వుండాలన్నారు.

పండుగకు ఊరెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలి : సిఐ



ప్రజాశక్తి-తోట్లవల్లూరు : సంక్రాంతి పండుగకు ఊరు వెళ్లే వారికి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు జాగ్రత్తలతో కూడిన సలహాలను సూచించారు. తాళాలు వేసి దూర ప్రాంతాలకు వెళ్లే వారి ఇళ్లను గమనించి దొంగలు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని వారి నుండి తమ విలువైన వస్తువులను, నగలను కాపాడుకోవడానికి తగు సూచనలను ఆయన ప్రజలకు అందించారు.సోషల్ మీడియాలో ఊరెళుతున్నట్లు పోస్టు చేయవద్దని, ఊరెళ్లే ముందు సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వడం బెటర్ అని తెలిపారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, విలువైన ఆభరణాలు డబ్బులు బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని, లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశాల్లో దాచుకోవాలన్నారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు సెక్యూరిటీ అలారం మోషన్ సెన్సార్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు : తహశీల్దార్

ప్రజాశక్తి-చల్లపల్లి : సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో ఎక్కడైనా కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ కే.గోపాలకృష్ణ హెచ్చరించారు. బుధవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయం కూడా అయిన నేపథ్యంలో ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం జూదాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందాల బరులు ఏర్పాటు చేస్తున్నా, కోడి కత్తులు తయారు చేస్తున్నా, విక్రయిస్తున్నా ప్రజలు తమకు సమాచారం అందించాలని సూచించారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐ, పశు వైద్యాధికారి, ఈఓఆర్డీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, పోలీస్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ చేకు చిన్న రాట్నాలు, ఎస్ఐ సిహెచ్.చినబాబు, ఈఓఆర్డీ బూరేపల్లి అశోక్, పశు వైద్యాధికారి వినోద్, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కష్టమోహన్ పాల్గొన్నారు.

ఎస్ఐ ఉదారత

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక రామాలయం వద్ద నివసిస్తున్న బూరెల సాయి కుమార్ (22) తండ్రి 3 నెలల క్రితం అనారోగ్యం కారణంగా చనిపోగా మంగళ వారం తల్లి కూడా చనిపోవడంతో కుర్రాడు తల్లి అంత్యక్రియలు కూడా చేయలేని దీన స్థితిలో ఉన్నట్లు తెలుసుకున్న చల్లపల్లి ఎస్ఐ చినబాబు 7,000 రూపాయలు మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేశారు. కావున అతని ప్రస్తుత పరిస్థితి మరియు ఆర్థిక పరమైన అవసరాల నిమిత్తం దాతలు ఎవరైనా ఉన్న యెడల సాయం చేసి ఆదుకోవాలన్నారు.



సాయం చేస్తున్న ఎస్ఐ

వెంకటయ్య సేవలు మరువలేనివి

వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి-వత్సవాయి: రైతు సంఘంలో తమ్మినేని వెంకటయ్య అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో తమ్మినేని వెంకటయ్య 22వ వర్ధంతి సభ బుధవారం నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మన్నెపూడి చంద్రశేఖర్ మాట్లాడారు. ఐదు సంవత్సరాలు సర్పంచ్‌గా, ఎంపిటీసీగా పని చేశారని అన్నారు. సాగర్ నీటి కోసం పోరాడారని తెలిపారు. రైతు సంఘం నాయకులు తమ్మినేని రాంబాబు మాట్లాడుతూ సిపిఎం అభివృద్ధికి వెంకటయ్య కీలకపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కనకయ్య, కోసూరి కృష్ణ, పెంటి కోటేశ్వరావు, మల్లికార్జున్‌రావు, బోతరాజు కోటయ్య, జయరాజు, రాయల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం


ప్రజాశక్తి-కంచికచర్ల: కీసర టోల్ గేట్ వద్ద బుధవారం స్థానిక పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో స్థానిక యస్ ఐ సుబ్రహ్మణ్యం సిబ్బంది



తో కలిసి తనిఖీ లో పాల్గొన్నారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో హైదరాబాద్ నుండి పాలకొల్లు వెళ్తున్న కారును తనిఖీ చేశారు ఇందులో ఓ వ్యక్తి తెలంగాణకు చెందిన ఆరు మద్యం ఫుల్ బాటిల్స్ తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. జగ్గయ్యపేట: గరికపాడు చెక్‌పోస్టు వద్ద పోలీసుల తనిఖీల్లో ఎటువంటి పత్రాలూ చూపకపోవడంతో రూ.10 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఎస్ఐ కృష్ణబాబు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి కూరగాయలు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం లచ్చపాలెం గ్రామంలో వద్ధాశ్రమంలో దివి పార్థసారధి జ్ఞాపకార్థం. వారి కుమారుడు దీవి



శశికృష్ణ సౌజన్యంతో బియ్యము కూరగాయల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. మండల అధ్యక్షుడు గంటా వెంకట్రావు ఉడత శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం లింగాలపాడు గ్రామ పంచాయతీ "లచ్చపాలెం గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. బుధవారం గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ ప్రజలకు అందజేశారు.

కాపా నరసింహారావుకు నివాళి

ప్రజాశక్తి-నందిగామ: వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామం లో బుధవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాపా రాంబాబు తండ్రి నరసింహారావు పార్థివదేహానికి నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు.

కేశినేని అవకాశవాది : టిడిపి

ప్రజాశక్తి-తిరువూరు: విజయవాడ ఎంపీ కేశినేని(శ్రీనివాస్) నాని అవకాశవా దనికి, అహంకారినికి నిదర్శనమని, తల్లిపాలు తాగి రొమ్ము గుద్దారని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదత్ అన్నారు. నాని వైసిపి లోకి చేరిన నేపథ్యంలో దత్తు ఆపార్టీ నాయకులతో కలిసి బుధవా రం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నాని పార్టీ చంద్రబాబు, లోకేష్ ను కించపరచటం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. రెండుసార్లు ఎంపీగా చేసిన టిడిపి పై బురద చల్లటం మానుకోవాలని హెచ్చరించారు. మూడవసారి ఎంపీగా టికెట్ ఇస్తే మంచి వ్యక్తి, ఇవ్వకపోతే చంద్రబాబు పచ్చి మోసగాడా అని ఎంపిని దత్తు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు, నాయకులు కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.







వివిధ రూపాల్లో అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-విజయవాడ: అంగన్వాడీల సమ్మె 30వ రోజుకు చేరింది. విజయవాడలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త 24 గంటల రిలే నిరాహార దీక్షలు ఆరో రోజుకు చేరాయి. దీక్షలకు సిఐటియు, విద్యార్థి, పలు సంఘాల నాయకులు మద్దతు పలికారు. ప్రభుత్వం ఇస్తున్న షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని, యూనియన్లను చర్చలకు పిలిచి వేతనం గ్రాడ్యుటీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను కాలరాసే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలు మానుకోకుంటే ప్రతిఘటించడం, పోరాడడం కార్మికులకు అనివారిమవుతుందని చెప్పారు. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని యూనియన్ల నేతలు తెలిపారు. సమ్మెకు మద్దతు పలికిన వారిలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఆర్వి నరసింహారావు, రాష్ట్ర నాయకులు ముజఫర్ అహ్మద్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి బేబీ రాణి, సిఐటియు రాష్ట్ర నాయకులు పి రోజా, సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎంవి సుధాకర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్, రాష్ట్ర నాయకులు సోమేశ్వరరావు, అంగన్వాడి సంఘాల నాయకులు టి గజలక్ష్మి, యల్లా రాణి ఉన్నారు. **మైలవరం:** అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 30వ నెంబరు ఆకారంలో కూర్చుని నిరసన తెలిపి గంగిరెద్దుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ సుప్రజ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైలవరం జి కొండూరు మండలాల సిఐటియు కార్యదర్శిలు సిహెచ్ సుధాకర్, కే బాలకృష్ణ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పుష్ప కుమారి, సిహెచ్ శారద, మాణిక్యం, విజయలక్ష్మి, రబ్బాని, బుల్లెమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** అంగన్‌వాడీల సమ్మెకు సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సుప్రజ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆకుల రవి, బల గాని వెంకటేశ్వరావు, ఎస్వీ భద్రం, యూనియన్ నాయ కులు. ఎన్. నాగమణి, సుజాత, షాజ బేగం, బనవతు జ్యోతి, కస్తూరి, ఉష, రాణికుమారి, జయ, నిర్మల తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ఉరి తాళ్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాము, ప్రజాసంఘాల నాయకులు కోటా కృష్ణ, రావెళ్ల శేషు, దంతాల వెంకటేశ్వర్లు అంగన్వాడి యూనియన్ నాయకులు మధుకుమారి, అంజమ్మ విశాలాక్షి, సువర్చల,





రత్నకుమారి, లక్ష్మీ, మేరి, లీల జానమ్మ, ఉమారాణి, ఖాజాబి, హసీనా తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామలో అంగనవాడీ కార్మికులు ఉరితాళ్లు మెడకు వేసుకుని నిరసన తెలిపారు. జగ్గయ్యపేట మాజీ ఎంఎల్ఎ శ్రీరామ రాజగోపాల్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీదర్, టిడిపి ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, మాజీ ఎంపిపి మన్నే కళావతి, అయిలపోగు వెంకటేశ్వరరావు, అంగనవాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కొల్లి సరళ, సుజాత, వెంకట్రావమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

టాటా అసెస్ ఆఫర్లు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

టాటా అసెస్ మేనేజ్‌మెంట్ నుండి నాలుగు కొత్త స్కీమ్‌లను ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ హెడ్ ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో రెండు ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ కాగా, మరో రెండు ఫండ్ ఆఫ్ పండ్స్‌గా ఉన్నాయన్నారు. టాటా గోల్ట్ ఇటిఎఫ్, టాటా గోల్డ్ ఇటిఎఫ్ పండ్ ఆఫ్ ఫండ్, టాటా సిల్వర్ , టాటా సిల్వర్ ఇటిఎఫ్ నాలుగు స్కీమ్‌లను ప్రారంభించామని తెలిపారు. ఇవి పెట్టుబడిదారులకు తక్కువ లావాదేవీ ఖర్చులు, అధిక ద్రవ్యత, తక్కువ వ్యయ నిష్పత్తి మొదలైన వాటితో అసెస్ క్లాస్‌గా ఉంటాయని ఇవి బంగారం, వెండిని ఎక్స్ఛేంజ్ చేసే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు.

స్మృతివనం ప్రారంభానికి తరలిరండి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని వైసిపి కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ఈ నెల 19న అంబేద్కర్ స్మృతివనం ప్రారంభానికి తరలిరావాలని కోరారు. పదవుల్లో బిసిలకు సిఎం జగన్ పెద్దపీట వేశారన్నారు.

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గాంధీనగర్ ఓ హోటల్‌లో బుధవారం ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజు విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరిట విజయవాడ నగరంలో స్మృతివనం ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు.125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని 404 కోట్లతో ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి ఇంటి నుంచి ఒక్కొక్కరు తరలి రావాలని పిలుపునిచ్చారు. దళిత, బడుగు బలహీన వర్గలకు చెందిన ప్రతి ఒక్కరు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తరలి రావాలని కోరారు.జనవరి 20వ తేదీన కడపలో మాదిగల సామాజిక న్యాయ మహా సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీ లు మాదిగలకు సముచిత స్థానం కల్పించడంతో పాటు సీట్లు కూడా ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నేత సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరువూరు: జెవివి రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను తిరువూరు మండల అభివృద్ధి అధికారి బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిద మూఢ నమ్మకాలపై జన విజ్ఞానవేదిక చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్, నాయకులు ఎం.హరికృష్ణ, ఎం.రాంప్రదీప్, తిరువూరు పట్టణ నాయకులు పి.శీనయ్య, ఎం.సుధాకర్, డి.సుదర్శన్, ఎస్.డి.సుభాని తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ బ్రైన్స్‌లో సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సంక్రాంతి వేడుకలు బుధవారం పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని లిటిల్ బ్రైన్స్ పాఠశాల ఆవరణలో అంగరంగ వైభవంగా జరిగాయి. భోగిమంటలు,..గొబ్బెమ్మలు... పిండివంటలు... గంగిరెద్దులు... హరిదాసులు...భోగిపళ్లు...ఇలా పాఠశాల విద్యార్థులు వివిధ పాత్రలలో వేషధారణతో పండుగ వాతావరణ: తలపింపచేసింది. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు పండుగలు వాటి విశిష్టతను తెలియచేసే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ తెలుగు వారికి పెద్ద పండుగ అని గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున మూడు రోజుల పాటు అంగర ంగ వైభవంగా వేడుకలు నిర్వహిస్తారన్నారు. నేటి పోటీ





ప్రపంచంలో పట్టణ ప్రాంతాలలోని విద్యార్థులకు పండుగల సంప్రదాయాలను తెలియచేసే ఉద్దేశంతో తమ పాఠశాలలో వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. వీటి వలన మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకుని క్రమశిక్షణతో మెలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధా ప్రవీణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మండల పరిధిలోని ముండ్లపాడు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, పశు సంవర్థక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశు వైద్యులు డా. జస్వంత్ రెడ్డి, డా.అనిల్ పాల్గొని పాడి పశువులకు పొదుగువాపు, చూడి పరీక్షలు, తిరగకట్టడం, జ్వరం సమస్యలకు వైద్యం చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత ఉండాలని, ఎదను సరిగా గమనించుకుంటూ ఉండాలని, ఎటువంటి సమస్యను గమనించినా వెంటనే దగ్గరలోని పశు వైద్య సిబ్బంది సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీ సాయి హర్ష, శ్రీనివాసరావు రవి, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు వీరభద్రం, రాకేష్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది త్రివేణి, నారాయణమూర్తి పాల్గొన్నారు.

30వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : డిమాండ్స్ పరిష్కరించకుంటే రానున్న ఎన్నికలలో తమ సత్తా ఏమిటో చూపిస్తాం అని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రమాదేవి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారించాలని కోరుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి 30వ రోజుకు చేరుకుంది. అలాగే 24 గంటల రిలే నిరాహారదీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ అనుసరిస్తున్న వైఖరి నిరసిస్తూ మోకాళ్ళ పై నిల్చుని నిరసన తెలిపారు. ఈ సమ్మెలో సెక్టార్ అధ్యక్ష ,కార్యదర్శులు నాంచారమ్మ, పి.రెజీనా రాణి,సభ్యులు కే లక్ష్మి ,సుజాత, సౌజన్య, విటలేశ్వరి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.**కంకిపాడు** : కంకిపాడు ప్రాజెక్టు కమిటీ వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేమ్ టు యు జిల్లా కమిటీ సభ్యులు తాడంకి నరేష్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి, సెక్టార్ లీడర్ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, కాళిమ్మ పాల్గొన్నారు. **అవనిగడ్డ** : అంగన్‌వాడీలు చేస్తున్న దీక్షలకు జనసేన పార్టీ నాయకులు, రాష్ట్ర బీసీ సంఘం నాయకుడు చిలకలపూడి పాపారావు సమ్మె చేస్తున్న వారికి ఖర్చులు నిమిత్తం రూ 15 వేల విరాళం అందజేశారు. జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు పార్టీ నాయకులు మట్టి సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బండి ఆదిశేషు ధోనే సహదేవుడు సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి ఏ నాగమణి కే పాములమ్మ గాదే సుశీల కె విజయ రాణి ఎం సుధారాణి కాశీ హంస తదితరులు పాల్గొని సమ్మెను నిర్వహించారు. **పామర్రు** : అంగన్‌వా డీల సమ్మెను పామర్రు ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు కే ఉమారాణి ప్రారంభించారు. గుడ్లవల్లేరు హైస్కూల్ ఉపాధ్యాయులు బివి రావు సమ్మెకు మద్దతుని తెలియజేశారు. ఈ సమ్మెలో స్వర్ణలత. ఊర్మిళ.రత్నశ్రీ. పద్మజ, సిఐటియు నాయకులు ఓ గంగాధర్ .ముల్లపూడి విల్సన్, కే నాగభూషణం పాల్గొన్నారు. **గుడివాడరూరల్:** గుడివాడ ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా అంగన్ వాడిలు చేస్తున్న సమ్మెకు సిపిఎం కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మద్దతు తెలిపారు. గుడ్లవల్లేరు కార్యదర్శి బివి శ్రీనివాసరావు, ఐద్వా నాయకురాలు రజని, యూనియన్ అధ్యక్షురాలు యెండూరి గీత, కార్యదర్శి తూమేటి వాణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి -మొవ్వ** : మొవ్వ గ్రామ చెరువులో ఎస్మా ప్రతులకు పిండ ప్రదానం చేశారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శీలం నారాయ ణరావు, సీఐటీయూ నాయకులు కరీముల్లా, న్యాయవాది గొరిపర్తి శ్రీనివాస్, బిఎస్పీ నాయకులు రాజేంద్ర ప్రసాద్ తదితరులు సమ్మెకు సంఘీభావం తెలిపారు.


గుడివాడలో...


అవనిగడ్డలో...


పామర్రులో...


కంకిపాడులో...



మోకాళ్లపై నిల్చొని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి 23వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును నిరసిస్తూ మోకాళ్ళ పై నిల్చుని తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (జెఎసి) జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పి.పోతురాజు , ఎస్.శివ నాగరాజు లు మాట్లాడుతూ అధికారులు సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్స్ పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు. ఈ సమ్మెలో సంఘ ఉపాధ్యక్షులు రాజేష్ బాబు, కోశాధికారి ప్రశాంతి మరియు రాధిక,దుర్గాభవాని, నాగలక్ష్మి అనూష, మాధవరావు ,దినేష్,, సమర్పన్ రావు,, జాన్ మోడీ, సాయికుమార, శ్రీహరి, వివిధ మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.


విగ్రహావిష్కరణ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దశ్యం

అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : విజయవాడ స్వరాజ్ మైదానంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ ఈనెల 19వ తేదీన ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను బుధవారం అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించి ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల ప్రజలు హాజరై ఆ మహానేతను స్మరించుకోవాల్సిందిగా కోరారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ దేశంలోనే అరుదైన సంఘటనని ఈ కార్యక్రమానికి తరలి రావలసిందిగా బసవయ్య కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలుకుర్తి రమేష్, రైతు విభాగం జిల్లా నాయకులు సామర్ల రాముడు, కొండవీటి మురళి, సింహాద్రి లంకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాపయ్యకు నివాళి

ప్రజాశక్తి-కంకిపాడు : కంకివాడు మండలం ప్రొద్దుటూరు గ్రామ సిపిఎం సీనియర్ సభ్యులు,పూర్వ డివిజన్ కమిటీ సభ్యులు ఈడా బాపయ్య బుధవారం మృతిచెందారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు, సిపిఎం పార్టీ కంకిపాడు మండలకార్యదర్శి తాడంకి నరేష్, సీనియర్ సభ్యులు ఈడా కోటేశ్వరరావు ,శాఖ కార్యదర్శి దాకవరపు సుందరం, మండల కమిటీ సభ్యులు జి కుమారి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



12న బహిరంగ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - గుడివాడ : 'మోడీ, షా, బీజేపిని, దాని మద్దతుదారులను ఓడిద్దాం' బహిరంగ సభకు వేలాదిమంది తరలి వచ్చి జయప్రదం చేయాలని కౌలురైతు సంఘం జిల్లాకార్యదర్శి పంచకర్ల రంగారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రంగారావు మాట్లాడుతూ భారత్ బచావో ఆంధ్రప్రదేశ్ కమిటీ పిలుపు మేరకు ఈనెల 12వతేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ మొగల్ రాజపురంలోని సిద్ధార్థ ఆర్ట్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక 40 సంఘాలతో కూడిన విశాల వేదికని, ఈ వేదిక లో మన భారత్ బచావో ఆంధ్రప్రదేశ్ ఒక భాగస్వామి అన్నారు. సేమ్ టు సేమ్- భారత రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ దేశం సంపదను లూఠీ చేసి అదానీ, అంబానీలకు కట్టబెడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం చేసిన మోడీ, షా బీజేపీ ని, దాని మద్దతు దారులను ఓడించటం మన భారత బచావో తక్షణ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో జిల్లాకమిటి సభ్యులు బి వి శ్రీనివాస్ పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు జెఎన్‌టియు కాకినాడ అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్, శరీర సౌష్ఠవ పోటీలలో బంగారు, వెండి పతకాలు సాధించి, ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారు. ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ, తూర్పుగోదావరి జిల్లాలో ఈనెల 8,9 తేదీలలో జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యునివర్శిటి కాకినాడ (జే.ఎన్.టి.యుకే) ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో కళాశాల విద్యార్థులు షేక్ నస్రిన్ చాందిని 63 కేజీల విభాగంతో బంగారు పతకాన్ని, 70 కేజీల విభాగంలో కే. పూజిత వెండి పతకాన్ని, 70 కేజీల విభాగంలో కే. అనూష వెండి పతకాన్ని సాధించారనికళాశాల ప్రినిసాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలియజేశారు. బాడీ బిల్డింగ్ పోటీలలో కే. కోటేశ్వర రావు 69 కేజీల విభాగంలో వెండి పతకాన్ని సాధించి, పావురాలు ఛాంపియన్ షిప్ ట్రోఫీని జె.ఎన్.టి.యుక్. స్పోర్ట్స్ అథారిటీ సెక్రటరీ జి.శ్యామ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు.


పతకాలు సాధించిన విద్యార్థులు


నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయవాదుల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - గుడివాడ : చీకటి చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని న్యాయవాదులు బుధవారం గుడివాడ ప్రధాన రహదారులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ జీవో నె.512 రద్దు చేయాలని, ప్రజల రాజ్యాంగ హక్కులను కాపాడాలని, భూ యాజమాన్య హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని స్లోగన్స్ ఇచ్చారు. అనంతరం ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ ర్యాలీలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, పఠాన్ బాజీ షరీఫ్ ఖాన్, ఎస్ శ్యాం ప్రసాద్, మాజీ అధ్యక్షుడు గంటా రమేష్ మనోహర్, మండవ రాజేష్, రావూరి రవి, సుబ్రహ్మణ్యం, సిహెచ్ సాయి గణేష్, అంకినీడు ప్రసాద్, మహిళా న్యాయవాదులు నాగేంద్రమణి పాల్గొని నిరసన తెలియజేశారు.


తలశిల శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శ్రీనివాసరావు మృతికి మండలి సంతాపం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి సాగర్ ఆక్వాఫీడ్స్ అధినేత తలశిల శ్రీనివాసరావు ఆకస్మిక మరణం పట్ల మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. స్థానిక అగ్రహారంలో శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఆయన బుధవారం పరామర్శించారు. శ్రీనివాసరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఆయన మరణం ఆక్రంగానికి తీరని లోటు అని అన్నారు.బుద్ధప్రసాద్ వెంట చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, ప్రముఖులు కోనేరు బలరాం, మద్దిపట్ల జగన్మోహన రావు, షేక్ నభీ ఘోరి పారిశ్రామిక వేత్తలు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మంత్రి

ప్రజాశక్తి గూడూరు :అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు.బుధవారం జోగి రాజీవ్ తో కలిసి పెడన నియోజకవర్గంలోని గూడూరు మండలం తరకటూరు గ్రామ సచివాలయ పరిధిలోని తరకటూరు, పినగూడూరులంక, పర్ణశాల, తరకటూరుపాలెం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్దిని ఇంటింటికి తిరిగి గ్రామస్తులకు వివరించి చెప్పారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చారన్నారు. అనంతరం తరకటూరు గ్రామంలో రూ.26.50 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన గోదాము, కార్యాలయ భవనంనకు జోగి రమేష్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదన రావు, కేడీడీసీ బ్యాంకు డైరెక్టర్ తలుపుల వెంకట కష్ణారావు, తరకటూరు ఎంపీటీసీ జక్కా ధర్మారాయుడు, తరకటూరు, కేడీసీసీ బ్యాంక్ గూడూరు బ్రాంచ్ మేనేజర్ ఫణి కష్ణ, తరకటూరు, గూడూరు గ్రామ సర్పంచ్ లు చిన్నం వెంకట రమణమ్మ, లింగం సులోచన రాణి పాల్గొన్నారు.

ప్రముఖ కమ్యూనిస్టు చెన్నారెడ్డికి నివాళి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం, విస్సన్నపేట : ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, తెలంగాణా సాయుధ రైతాంగ ఉద్యమంలో చీఫ్ కొరియర్‌గా పనిచేసిన దిగి చెన్నారెడ్డికి పలువురు నేతలు నివాళులర్పించారు. చెన్నారెడ్డి బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస ఎన్‌టిఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం ముచ్చినపల్లి గ్రామంలోని స్వగృహంలో వృద్ధాప్యం కారణంగా మృతిచెందారు. ఆయన మృతి పట్ల సిపిఎం సీనియర్ నాయకులు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ చైర్మన్ బిఆర్.తులసీరావు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. చెన్నారెడ్డి కమ్యూనిస్టు ఉద్యమంలో నిర్వహించిన పాత్రను గుర్తుచేసుకున్నారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కష్ణ, జిల్లా నాయకులు ఎస్.నాగేశ్వర్ రెడ్డి, పివి.ఆంజనేయులు, చిన్న బాబు, మద్దిరెడ్డి మాధవరెడ్డి తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. చెన్నారెడ్డి మృతికి పార్టీకి తీరని లోటని అన్నారు. అలాగే సిపిఎం విస్సన్నపేట మండల కార్యదర్శి నాగరాజు, పార్టీ నాయకులు కష్ణారెడ్డి, వెంకటరెడ్డి, మేకల జ్ఞాన రత్నం, ప్రసాద్‌రెడ్డి, యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ, ఏలూరు జిల్లా కార్యదర్శి వీరకోటి, విస్సన్నపేట మండల అధ్యక్షులు కె.చైతన్య, మాజీ అధ్యక్షులు రామకష్ణారెడ్డి, బూరుగు రామారావు, నాగేశ్వరరావు తదితరులు చెన్నారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు ఫోన్లో చెన్నారెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డిని పరామర్శించారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి బాసట ఐదో తరగతి వరకు చదువుకున్న ఆయన తెలంగాణ సాయుధ పోరాట యోధులకు బాసటగా నిలిచారు.

రేపు 'మోడీ, షా హఠావో - దేశ్ బచావో' భారీ సభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : "మోడీ, షా హఠావో - దేశ్ బచావో" నినాదంతో ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు భారీ సభ నిర్వహించనున్నట్లు భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఎపి కమిటీ కన్వీనర్లు వడ్డే శోభనాద్రీశ్వరరావు, కె.విజయరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగే ఈ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సిపిఐ జాతీయ నాయకులు అజీజ్ పాషా, కాంగ్రెస్ జాతీయ నాయకులు జెడి.శీలం, సిఐటియు జాతీయ అధ్యక్షులు డాక్టర్ హేమలత, ఎఐటియుసి జాతీయ నాయకులు వహిదా నిజాం, ఎస్‌కెఎం జాతీయ నాయకులు రాకేష్ తికాయత్, ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు, హీరో ఆర్.నారాయణ మూర్తి, ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజతోపాటు పలువురు రాజకీయ, కార్మిక, రైతు, మహిళ, యువజన, విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, సామాజిక సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు.

ఊహాగానాలకు కేశినేని తెర

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి, విజయవాడ : విజయవాడ సిట్టింగ్ టిడిపి ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) తన పార్టీ మార్పుపై నెలకొన్న ఊహాగానాలకు ఎట్టకేలకు తెరదించారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో భేటీ అయ్యారు. సుమారు అర గంటకుపైగా వీరు సమావేశమై ఎన్టీఆర్ జిల్లాలో రాజకీయ పరిణామాలు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై చర్చించుకున్నట్లు తెలిసింది. మంగళవారమే సిఎంని కలిసేందుకు సమయమిచ్చినా అమావాస్య కారణంగా బుధవారానికి వాయిదా వేసినట్లు సన్నిహితులు చర్చించుకుంటున్నారు. ఎంపి పదవికి, టిడిపి సభ్యత్వానికి రాజీనామా చేసిన అనంతరం వైసిపిలో అధికారికంగా చేరనున్నారు. తన ఎంపి పదవికి రాజీనామాను లేఖను మెయిల్ ద్వారా స్పీకర్ ఫార్మేట్‌లో లోక్‌సభ స్పీకర్‌కు పంపారు. దీనిని ఆమోదింప చేసుకోవడానికి ఎప్పుడు ఢిల్లీ వెళ్తారనేది రెండు మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ దఫా తనతో పాటు తన కుమార్తెను కూడా వైసిపి తరపున ఎన్నికల బరిలోకి దింపనున్నట్లు చర్చ జరుగుతోంది. తనకు విజయవాడ పార్లమెంట్ స్థానం, తన కుమార్తె కేశినేని శ్వేతకు విజయవాడ పశ్చిమ సీటు కేటాయించాలని కోరనున్నట్లు అతని సన్నిహితులు చెబుతున్నారు. మరోవైపు ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఆసిఫ్‌ను ఇటీవలనే వైసిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జిగా సిఎం జగన్ ప్రకటించారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఆసిఫ్‌ను రంగంలో ఉంచుతారా లేక కేశినేని శ్వేతకు అవకాశం ఇస్తారా అనేది ఆసక్తి కరంగా మారింది.

నిరుద్యోగుల అరెస్టు అన్యాయం

సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 58 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని, ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కార్యాలయానికి సామూహిక రాయబారం చేపట్టిన నిరుద్యోగ యువతను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం అన్యాయమని సిపిఎం ఫ్లోర్‌లీడర్, పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోయి సత్యబాబు ఖండించారు. అరెస్టు చేసిన డీఎస్సీ అభ్యర్థులను పరామర్శించి వారి పోరాటానికి మద్దతు తెలిపారు. యువకులను అరెస్టు చేయడాన్ని ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రకటన

అగినిపర్తి పుట్లమ్మ (వయసు57 సం) భర్త అగినిపర్తి నాగేశ్వరరావు అను మహిళ గుడ్లవల్లేరు మండలం దోకిపర్రు గ్రామం,డోర్ నెంబర్ 4-167-4, చాకలిపేట నందు నివసించి ఉన్నది. ఆమె మరణానంతరం 25-12-2023 తేదీన దోకిపర్రు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి డెత్ సర్టిఫికెట్ ఇవ్వబడింది. కానీ ఆమెకు చెందిన 5201 3594 0889 నంబరు గల ఆధార్ కార్డు నందు **AGINIPARTHI PUTLAMMA** కు బదులుగా **AGNIPATI PUTLAMMA** అని తప్పుగా నమోదు కాబడినది. ఆర్ పి ఎల్ ఇన్సూరెన్స్ బాండు 2006 నందు ఆమె మరణానంతరం నామినీ గా భర్తనైనటువంటి నా పేరు (అగినిపర్తి నాగేశ్వరరావు) కలదు ఆర్ పిఎల్ ఇన్సూరెన్స్ బాండు పైన గల **AGINI-PARTHI PUTLAMMA** పేరు అసలైనదని **AGINI-PARTH PUTLAMMA** మరియు **AGNIPATI PUTLAMMA** రెండు పేర్లు ఒకరివేనని ధ్రువీకరిస్తున్నాను..

ఇట్లు
అగినిపర్తి నాగేశ్వరరావు

పేరు మార్పు

మహ్మద్ సైదా ఫర్హాద్ D/o మహమ్మద్ ఇషాక్ మియా, D.No. నివాసి : ప్లాట్ నెం.9, సెక్టార్ 4, రోడ్ నెం.4, లోటస్_ల్యాండ్‌మార్క్, అయోధ్య నగర్, విజయవాడ.

నా ప్రస్తుత పాస్‌పోర్టులో No : N1576511 తో వున్న నా పాస్‌పోర్టులో నా పేరు తప్పుగా మొహమ్మద్ సైదా ఫర్హాద్ **(MOHAMMED SYEADA FARHAD)** అని పేర్కొనబడింది. నా 10వ తరగతి మార్కుల మెమోలో నా పేరు మహమ్మద్ సైదా ఫర్హాద్ **(MOHAMMAD SYEDA FARHAD** అని పేర్కొనబడినది**)**. ఇద్దరూ మహ్మద్ సైదా ఫర్మాద్ మరియు మొహమ్మద్ సైదా ఫర్హాద్ **(MOHAMMED SYEADA FARHAD AND MOHAMMAD SYEDA FARHAD)** మరియు నాకు మాత్రమే చెందినవారు. ఇక నుండి నా పేరు మహమ్మద్ సైదా ఫర్హాద్ అని పిలవబడుతుంది. (పాస్‌పోర్టులో దిద్దుబాటు కోసం) పునరుద్ధరణ.

జంపింగ్ జిలానీలు

మొదటిపేజీ తరువాయి

పథకాలను కొనియాడారు. మంత్రివర్గంలో చోటు కల్పించకపోయినా ఆయన తన అసమ్మతిని బహిర్గత పరచలేదు. అయితే ఇటీవల జరిగిన వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. "నియోజకవర్గ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నా, జగన్ తనను గుర్తించలేదు" అని అసమ్మతి గళాన్ని వినిపించారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకు పెనమలూరు అసెంబ్లీ టికెట్ ఇచ్చేందుకు వైసిపి అధిష్టానం నిరాకరించినట్లు తెలిసింది. దీంతో సారధి పార్టీ మారతనే ప్రచారం ఊపందుకుంది. మరోపక్క తమ పార్టీలో చేరాల్సిందిగా టిడిపి నేతలు రాయబారాలు నడుపుతున్నారు. గతంలో టిడిపి నేతలు ఆయనపై ఎన్నో విమర్శలు చేశారు. క్వారీల నుంచి ఇసుక అక్రమ రవాణా, రియల్ ఎస్టేట్ అక్రమ లే అవుట్లను ప్రోత్సహించి భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. యనమలకుదురు వంతెన నిర్మాణ విషయంలో అధికార వైసిపి, విపక్ష టిడిపి నేతల మధ్య మాటలు తూటాలు పేలాయి. అయితే ఇప్పుడు అవన్నీ పక్కనపెట్టి సారథిని టిడిపిలోకి ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో త్వరలో గుడివాడలో జరిగే బహిరంగ సభలో టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో సారధి ఆ పార్టీ కండువా కప్పుకుంటారనే చర్చజరుగుతోంది.

టిడిపిలో ఎన్నో అవమానాలు భరించి బయటకొచ్చా

వ్యక్తం చేశారు. తనను చెప్పుతీసుకొని కొడతానని ఓ క్యారెక్టర్‌లెస్ వ్యక్తి తిట్టినా పార్టీ స్పందిచలేదని వాపోయారు. తనను గొట్టంగాడు అన్నా కూడా భరించానని పేర్కొన్నారు. టిడిపి గెలిచేది లేదని గతంలో చాలామంది తనకు చెప్పారని పేర్కొన్నారు. "ఉమ్మడి కష్ణా జిల్లాలో పార్టీని తన భుజస్కందాలపై నడిపించా. పార్టీ కోసం నా సొంత వ్యాపారాలను పక్కనపెట్టా. సొంత వ్యాపారాల కంటే పార్టీయే ముఖ్యమని పని చేశా, టిడిపి కోసం ఆస్తులు అమ్ముకున్నా, వ్యాపారాలు వదులుకున్నా, బాబు పాదయాత్ర, స్థానిక సంస్థల ఎన్నికలను నా భుజంపై మోశా, పార్టీ కోసం, ప్రజల కోసం నిజాయితీగా కష్టపడ్డా" అని నాని తెలిపారు. విజయవాడ మేయర్ అభ్యర్థిగా శ్వేతను చంద్రబాబాబే నిర్ణయించారని, ఆయన మూడు రోజులు అడిగితేనే శ్వేత ముందుకొచ్చిందని తెలిపారు. మేయర్ ఎన్నికల సమయంలో చంద్రబాబు అడిగినందునే టాటా సంస్థల్లో పనిచేస్తున్న తన కుమార్తె శ్వేతను తీసుకువచ్చి పోటీ చేయించానని చెప్పారు. "బోండా ఉమా సతీమణిని మేయర్‌గా పోటీ పెడుతున్నారా.. అదే జరిగితే చాలా ప్రమాదకరం" అని చంద్రబాబు అన్నారని కేశినేని పేర్కొన్నారు. ఆ తర్వాత తన కుటుంబం నుంచి ఒకరుంటే బాగుంటుందని ఒత్తిడి తెచ్చారని చెప్పారు. సొంత పార్టీ నేతలే తనను అవమానించినా చర్యలు తీసుకోలేదన్నారు. తనను ఎవరు ఎన్ని మాటలన్నా పార్టీ నుంచి కనీస మద్దతురాలేదన్నారు. తనను చాలా రకాలుగా అవమానించారని, పార్టీలో ఉంటూ ఇంకా ఎన్ని భరించాలని, ఇష్టం లేకపోతే వెళ్లిపోతానని అప్పుడే చంద్రబాబుతో చెప్పానని పేర్కొన్నారు. వద్దు, నీవు పార్టీలోనే ఉండాల్సిందేనని బాబు తనతో చెప్పారని పేర్కొన్నారు. టీడీపీ కోసం సమయం, డబ్బు వథా చేసుకోవద్దని చాలామందే చెప్పారని, అయినా తాను టిడిపిలోనే కొనసాగానని అన్నారు. తాను అమ్ముకున్న ఆస్తుల విలువ రూ.2 వేల కోట్లని అన్నారు. తన కుటుంబంలో చంద్రబాబు చిచ్చు పెట్టారన్నారు. కుటుంబ సభ్యులతో కొట్టించాలని లోకేష్ ఎందుకు చూశారని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో లోకేష్ ఓడిపోయారని ఎద్దేవా చేశారు. ఎంపీగా సీఎం కార్యక్రమాలకు తాను హాజరుకావాల్సి ఉందని, అది ప్రోటోకాల్ అని, తన విషయంలో టిడిపి ప్రొటోకాల్ మరిచిపోయిందని, సీఎం కార్యక్రమాలకు చంద్రబాబు తనను హాజరు కానివ్వలేదని అన్నారు. చంద్రబాబు ఏపీకి పనికి రాని వ్యక్తని విమర్శించారు.

వైసిపిలో చేరతా

టిడిపికి, ఎంపి పదవికి రాజీనామా చేస్తానని ఇప్పటికే ప్రకటించానని, తన రాజీనామా అమోదం పొందగానే వైసిపిలో చేరుతానని చెప్పారు. విజయవాడ అంటే ప్రాణమని, ఏమైనా చేస్తానని అన్నారు. 2014 నుంచి 2019 వరకు విజయవాడ కోసం చంద్రబాబు రూ.100 కోట్లైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. విజయవాడ కోసం తాను ఎంతో చేశానన్నారు. "షాజహాన్ తాజ్‌మహల్ కట్టాడు, నేను అమరావతి కడతాను" అని చంద్రబాబు గొప్పలు చెప్పారని ఎద్దేవా చేశారు. విజయవాడ ఒక రియాలిటీ, అమరావతి ఒక కల అని అన్నాను. తాను చంద్రబాబును ఎప్పుడూ టికెట్ అడగలేదని, ఇప్పుడు సీఎం జగన్‌ను కూడా అడగనని అన్నారు. జగన్‌తో ప్రయాణం చేయాలనుకుంటున్నానని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో టిడిపి 60 శాతం ఖాళీ అవబోతోందని చెప్పారు.

వైసిపి కోవర్టు కేశినేని : బుద్ధా

నాని గెలిస్తే తన బుద్ధా భవన్‌ను ఇచ్చేస్తానన్నారు. కాళ్లు పట్టుకోవడం కేశినేనికి అలవాటేనని, ఇప్పుడు కాళ్లు మారాయంతేనని ఎద్దేవా చేశారు. ఐపిఎస్‌పై కేశినేని గొడవకు వెళ్లి తమను ఇరికించారని గత సంఘటనను గుర్తుచేశారు. నాని అప్పులు ఎగ్గొట్టారని, కబ్జాలు చేశారని విమర్శించారు.

భూ సర్వేకు సిబ్బంది కొరత

మరొకరు సెలవుపై వెళ్లినట్లు సమాచారం. దీంతో ఇన్చార్జులతోనే ప్రక్రియను కొనసాగించాల్సి వస్తోంది. ఈనేపథ్యంలో అనుకున్న మేరకు సర్వే ముందుకు సాగడం లేదు. అంతేకాకుండా మండల సర్వేయర్లు లేకపోవడం కూడా ప్రధాన సమస్యగా మారింది. చందర్లపాడు, వీరులపాడు, వత్సవాయి, ఏ.కొండూరు, జి.కొండూరు, విజయవాడ సెంట్రల్ తదితర మండలాల్లో సర్వేయర్ల సమస్య తీవ్రంగా మారింది. అంతేకాకుండా రెడ్డిగూడెం, విజయవాడ వెస్ట్ మండలాల్లో టాస్క్‌ఫోర్స్ సర్వేయర్ల సహాయంతో సర్వే చేపట్టాల్సి వస్తోంది. మరో వైపు జిల్లా కార్యాలయంలో కూడా సిబ్బంది తక్కువగా ఉండటంతో పర్యవేక్షణ కష్టంగా మారుతోంది. నలుగురు జూనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లు, ఒక సూపరింటెండెంట్ ఉండాల్సి ఉండగా, వీరిలో ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లు, ఒక సూపరింటెండెంట్‌ను హెడ్ ఆఫీస్‌లోకి తీసుకున్నారు. వారు పని భారంతో సతమతమవుతున్నారు. భూసర్వే ప్రక్రియలో గ్రామ సర్వేయర్లతో పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది కూడా కీలకం. వీరి సహకారం తోడైతేనే పనులు వేగవంతం అవుతాయి. తొలి నుండీ క్షేత్ర స్థాయిలో వీరి సహకారం అంతంత మాత్రంగానే ఉంటోంది. ప్రభుత్వ పథకాల అమలు, ఇతర సర్వేల పనులు, రెవెన్యూ పనులను అధికారులు అప్పగించడం వల్ల సమస్య నెలకొంది. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రెవెన్యూ సిబ్బంది సర్వే ప్రక్రియకు సమయం కేటాయించలేని పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామ సర్వేయర్లు వారి కోసం ఎదురు చూడాల్సి వస్తోంది.

అర్ధరాత్రి వరకు విధులు

భూసర్వే ప్రక్రియకు గ్రామ సర్వేయర్లే వెన్నెముక. అధిక శాతం బిటెక్, డిప్లొమో చదివిన వారు నుంచి రావడంతో త్వరగా ముందుకు సాగేందుకు ఉపకరిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 300 మంది వరకు ఉన్నారు. అయితే రోజు వారీగా చేపట్టిన వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. దీని కోసం ప్రత్యేకంగా గ్రామ సర్వేయర్లు, విలేజ్ సెక్రెటరీ, విఆర్‌వో, తహశీల్దారు, ఆర్‌డిఒ, జాయింట్ కలెక్టర్ వరకు వేర్వేరు లాగిన్‌లు ఏర్పాటు చేశారు. తప్పులు దొర్లకుండా ఉండేందుకు ఈ ఏర్పాటు చేశారు. దీంతో ఎవరికి వారుగా వివరాలను చెక్ చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. గ్రామ సర్వేయర్లు త్వరగానే అప్‌లోడ్ చేస్తున్నారు. అయితే సాంకేతిక పరిజ్ఞానంపై సరిగా అవగాహన లేకపోవడంతో చాలా మంది విలేజీ సెక్రెటరీలు, వీఆర్వోల లాగిన్‌లలో గ్రామ సర్వేయర్లే అప్‌లోడ్ చేయాల్సి వస్తోంది. అంతేకాకుండా తహశీల్దారు, ఆర్‌డివో లాగిన్లలో కూడా వీరే వివరాలను అప్‌లోడ్ చేయాల్సి వస్తోంది.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R. DISTRICT, AT:HAYATHNAGAR
O.S.No: 549 OF 2020

BETWEEN:
V. Narsimha Reddy & others ...**Plaintiffs**
AND
V. Nageshwari & Others ...**Defendants**

To,
Defendant No: 4. Sailasree, D/o. Late V.Subra manyam, W/o.D.Srinivas Rao, Aged : 47 years, Occ: Housewife, R/o.H.No.41-1/2-18 D, Dwaraka Nagar, Krishna Ganesh, Vijayawada.

The above-mentioned plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court, I am issuing this publication in news paper to the defendant No:4, Sailasree, in the above suit, Hence you are hereby required to appear before this Hon'ble court on 30-01-2024 at 10.30A.M either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on mertis, by setting you exparte.

// By order of the Court //
M/S. P. SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43 Raod No 1. Alakapuri Colony, HYDERABAD Cell: 9848944637

ORDER 21 RULE 48 CPC NOTICE
IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, GUDIVADA
E.P. 99/2022 in OS 331/2021

Between :
Boddani Gavaraiah S/o Chennaiah, Hindu, Tea Stall, Aged about 54 years, R/o Door No. 2/135, Bapuji Nagar, Gudivada, Gudivada Mandal .... DHR
And
Nakka Eswara Kumar S/o Anjaneyulu, Hindu, aged about 31 years, Employee, E.D.M.C. in Sub Post Office Angaluru, Now working at Post Office Bantumilli, Bantumilli Post, Bantumilli Mandal. ... JDR

యీ నెంబరు ఇ.పి.లో జెడిఆర్‌కు Order 21 rule 48 CPC Notice నిమిత్తం ది.22-1-2024వ తేదీకి వాయిదా వున్నది. యీ నెంబరు ఇ.పి.లో జెడిఆర్ వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదా : 22-1-2024

టి.శంకరరావు,
గుడివాడ **అడ్వకేట్ ఫర్ డిహెచ్ఆర్**
ది.10-1-2024 **గుడివాడ.**

మహారాజశ్రీ పార్వతీపురం 2వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
A.S.17/2022

Between:
గంధవరపు విమల వగైరాలు .....అప్పీలెంట్లు
And:
వెంపటాపు సూరమ్మ వగైరాలు......రెస్పాండెంట్లు
To:
R.5 : పాలూరి సీతారత్నం, W/o వెంకటరావు, డోర్ నెం.3-126, ఉంగుటూరు గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

పై నెంబరు అప్పీలులో మీకు నోటీసులు అందే నిమిత్తము శ్రీ కోర్టువారు **తేది.01.02.2024**కి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా తేది **ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు స్వయంగాగాని, న్యాయవాది ద్వారాగాని వ్రాతపూర్వకంగా తెలియచేసుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మాణము చేయబడునని ఇందు మూలంగా తెలియచేయడమైనది.

//కోర్టువారి ఆర్డర్ ప్రకారం //
అప్పీలెంట్లు తరపు న్యాయవాది
కండాపు ప్రసాదరావు,
అడ్వకేట్, బొబ్బిలి,
తే: 11-1.2024 ది Ph.No:9440127607

ఎల్ఐసి ఉద్యోగుల వాకౌట్ సమ్మె విజయవంతం

ప్రజాశక్తి కలక్టరేట్(కృష్ణా) : ఎల్ఐసి ఉద్యోగ సంఘాలైన ఫెడరేషన్ ఆఫ్ క్లాస్ ఆఫీసర్స్ అసోసియేషన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ ఫీల్డ్ వర్కర్స్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్లో ఉన్న వివిధ డిమాండ్లపై బుధవారం ఎల్ ఐ సి,డివిజనల్ కార్యాలయం ఎదుట గంట వాకౌట్ సమ్మెను నిర్వహించారు. ఈ సమ్మెలో భాగంగా వివిధ ఉద్యోగ సంఘాలతో కూడిన జాయింట్ ఫ్రంట్ నాయకులు మాట్లాడుతూ 2022 ఆగస్టు 1, నుండి జరగవలసిన వేతన సవరణ కోసం తక్షణమే చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అలాగే నూతన పెన్షన్ స్కీం క్రింద కవర్ అవుతున్న ఉద్యోగులకు



యాజమాన్యం చెల్లించే కాంట్రిబ్యూషన్ ను 10 నుండి 14 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అన్ని కేడర్లలో తగిన నియామకాలు వెంటనే చేపట్టాలన్నారు. అదేవిధంగా ఉద్యోగులు మరియు అధికారుల సమస్యలపై యాజమాన్యం యొక్క ఏకపక్ష వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ ఉద్యోగ సంఘ నాయకులు అజయ్ కుమార్ సమ్మెకు సంఘీభావాన్ని తెలియజేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలోని యూనియన్లకు సంబంధించిన 761 మంది ఉద్యోగులు మచిలీపట్నం డివిజన్ సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, టి. చంద్రపాల్, ఎల్. రాజశేఖర్, వి.ఆర్. ఎస్. ఠాగూర్, వై. స్వామినాథ్. ఎస్.వి. రత్నారావు, బిహెచ్, మాధుర్, వి. శ్రీనివాస్, బాల సుబ్రహ్మణ్యం, ఎస్. దిలీప్ మరియు రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు బిహెచ్.వి.ఎల్. రాధాకృష్ణ మూర్తి, పి. నాగయ్య తదితరులు నాయకత్వం వహించగా పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేశారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆర్టీసీ డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆర్టీసి విజయవాడ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్ హామీ ఇచ్చారు. చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా అవనిగడ్డ డిపోకు విచ్చేసిన ఆయనకు కార్మికులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిపోలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను కార్మికులకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. అధికారుల ముందు సమస్యలు చెప్పుకోవడానికి ఇబ్బంది ఉంటే విజయవాడలో నేరుగా తన కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలన్నారు. విజయవాడ జోన్ కి త్వరలోనే 400 కొత్త బస్సులు రానున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 బస్సులు కొనుగోలు చేయనున్నట్లు చెబుతూ వాటి లో 400 బస్సులను జోనికి కేటాయించినట్లు చెప్పా రు. ఈ కార్యక్రమంలో తోలుతా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తో కలిసి డిపో ప్రాంగణంలో చెట్లు నాటారు.

విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :విద్యుత్ చౌర్యం చేయడం చట్టరీత్యా నేరమని చౌర్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎస్ఈ ఆల్బర్ట్ అన్నారు.బాపులపాడు మండలం వీరవల్లి గ్రామం సెక్షన్ పరిధిలో విద్యుత్శాఖ సిబ్బంది బందాలుగా ఏర్పడి గృహాలు, వాణిజ్య సముదాయాలు, ఆక్వా చెరువులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.47 బందాలుగా 2,952 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో 173 సర్వీసుల్లో అదనపులోడు వాడుతున్నట్లు నిర్ధారించి రూ. 5,43,000 జరిమానా విధించారు.ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వర్లు, ఆపరేషన్స్ డీఈ రామకృష్ణ, హనుమాన్జంక్షన్ డీఈ శ్రీనివాసరావు,గుడివాడ డివిజన్ పరిధిలోని ఏఈలు, జేఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పాత్రికేయ వృత్తి పవిత్రమైనది: పుట్టగుంట

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, పాత్రికేయ వత్తిలో నైతిక విలువలు, స్వీయ నియంత్రణ చాలా ముఖ్యమని ప్రముఖ పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు. హనుమాన్ జంక్షన్ జర్నలిస్ట్స్ వేల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో వరుసగా రెండో ఏడాది పాత్రికేయులకు ఉచిత ప్రమాద భీమా సదుపాయాన్ని పుట్టగుంట కల్పించారు.తన సొంత నిధులతో ఒక్కో జర్నలిస్ట్ కు రూ.15 లక్షల ప్రమాద భీమా నమోదు పత్రాలను బుధవారం ఆయన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా నిత్యం తిరుగుతూ ఉండే రిపోర్టర్లకు ప్రమాద భీమా అత్యంత అవసరమని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. జర్నలిస్టులు బాధ్యతతో వ్యవహరించి ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు కషి చేయాలని పుట్టగుంట సతీష్ కుమార్ కోరారు. హనుమాన్ జంక్షన్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు తాడి రంగారావు, అధ్యక్షులు చలమలశెట్టి శ్యామ్, ప్రధాన కార్యదర్శి కాలి బాలస్వామి,తాడి రంగారావు, కోశాధికారి రొంపెల్లి అచ్యుతరావు, సభ్యులు మేడేపూడి రాజా, అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర పాల్గొన్నారు.



భీమా పత్రాలు అందిస్తున్న పుట్టగుంట సతీష్‌కుమార్



సర్పంచ్‌కు కేంద్రమంత్రి సత్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని గాదేపూడి సర్పంచ్ని కేంద్రమంత్రి నాయక్ సన్మానించారు. మండలంలోని గాదేపూడి గ్రామపంచాయతీ ప్రతి ఇంటికి నీరు సరఫరా అయ్యే విధంగా నీటి కులాయిలను ఏర్పాటు చేసినందుకు ఆ గ్రామ సర్పంచ్ వీర్లాల లక్ష్మీనరావు ని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీపాద యశో నాయక్ దుషాల్వాలతో ఘనంగా సన్మానించారు.

చెత్త డంపింగ్ యార్డ్‌కు స్థలం కేటాయించాలి : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పంచాయతీలో చెత్త సేకరణ సక్రమంగా చేయడం లేదని, చెత్త పోయడానికి స్థలం లేకపోవడమే దానికి కారణమని జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి డంపింగ్ యార్డ్ కు రెండు ఎకరాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం గన్నవరం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ పట్టణ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, మిరప నాగేశ్వరరావు, గుండె మెడ ఉదయభాస్కరరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత పది రోజులుగా చెత్తను ఎక్కడ పడేయాలో తెలియక గన్నవరం పంచాయతీ జనాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.లేదంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

కోట్లు పెండింగ్‌లో ఉన్నా వీడని నిర్లక్ష్యం

- పన్నుల వసూళ్లలో అధికారుల అలసత్వం
- అసలు కన్నా అపరాధ రుసుమే ఎక్కువ

ప్రజాశక్తి-పెడన : మూలికే నక్కపై తాటికాయ పడ్డచందంగా ప్రభుత్వ అధికారుల పనితీరు తయారైంది. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా ప్రజల శ్రేయస్సును దష్టిలో ఉంచుకుని పలు సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపేట వెస్తున్నప్పటికీ ఇందుకు సంబంధించి ప్రభుత్వ ఆదాయ వనరులు వసూలు చేసి అందించాల్సిన అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిని పట్టించుకోవాల్సిన నాయకుల అలసత్వం వీరికి తోడు కావడంతో కోట్ల రూపాయలు ప్రజాధనం వసూలు కావడం లేదనే తెలుస్తోంది. అసలే అంతంతమాత్రంగా నెట్టుకొస్తున్న ఈ ప్రభుత్వానికి అధికారుల నిర్లక్ష్యం కారణంగా కోట్లాది రూపాయలు పన్నుల రూపంలో వసూళ్ల పూర్తి చేయలేకపోతున్నారు. వివరాల్లోకెళితే మున్సిపాలిటీ పరిధిలో 23 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల్లో ఇంటి పన్ను పాత బకాయిలు వసూళ్ల రూపంలో 25 లక్షల 58,600 చేయాల్సి ఉంది. అయితే ఇది వీటికి అపరాధ రుసుము కింద 29 లక్షల 22 వేల పైచిలుకు చెల్లించాల్సి ఉంది అంటే పాత బకాయి కన్నా అధిక శాతం అపరాధ రుసుమే ఎక్కువ అన్నమాట. అంతేకాకుండా ఈ ఏడాది ఇంటి పనులు బకాయిలు నిమిత్తం 44 లక్షల 28 వేలకు పైగా వసూలు చేయాల్సి ఉంది. వీటికి ఇప్పటికే రెండు లక్షల 45000 వేల రూపాయలు అపరాధ రుసుము నిమిత్తం వసూలు చేయాల్సిందని అధికారుల రికార్డులే చెబుతున్నాయి. మొత్తం కలిపి . రూ. కోటి 1,55,000 పైగా ఇల్లు, ఇళ్ల స్థలాల ఖాళీ ప్రదేశాల యజమానుల వద్ద నుంచి మున్సిపల్ శాఖ వసూలు చేయాల్సి ఉంది. అయితే మరో రెండు నెలల్లో అపరాధ రుసుముతో కలిపి కోటిపైగా మునిసిపల్ అధికారులు వసూలు చేయాల్సినప్పటికీ నేటికి సంబంధిత శాఖ అధికారులు కార్యాలయంలోని కుర్చీలను వదలడం లేదని పలువురు నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను వసూలు చేసి చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉన్నప్పటికీ పట్టి ఈ వ్యవహారంలో పట్టి పడినట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు.



త్వరలో నోటీసులు అందిస్తాం

మున్సిపల్ కమిషనర్ మహీంద్రా

కోర్టు ఉత్తర్వులు మేరకు ఇంటి పన్నులు, ఖాళీ స్థలముల బకాయిలు చెల్లించిన వారిపై నోటీసులు త్వరలోనే అందిస్తాం. మున్సిపల్ శాఖకు అపరాధ రుసుముతో చెల్లించుకుంటే కోర్టు, వారి ఆస్తులను జప్తు చేసుకుని వేలం పాటలో వచ్చిన రుసుమును ప్రభుత్వానికి జమ చేస్తుంది..

శాశ్వత కుల ధృవీకరణ పత్రాల మంజూరుకు ఆదేశం

ప్రజాశక్తి ఉయ్యూరు : రాష్ట్రంలో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన కులాలకు చెందినవారికి శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు మంజూరుకు రాష్ట్రంలోని 26 జిల్లాల కలెక్టర్లు అమలు చేయాలని ల్యాండ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయిప్రసాద్ ఆదేశాలు జారీ చేసినట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ బుధవారం ఓప్రకటనలో తెలిపారు. ప్రజాప్రయోజనాల దష్ట్యా ఆయా వర్గాలకు శాశ్వత కులధృవీకరణ పత్రాలు మం జూరు విషయమై గతసంవత్సరం నవంబరు 7న లోకాయుక్తకు ఫిర్యాదుచేయగా ఆమె రకు ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్కు లాకాయుక్త ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. గతంలో శాస్వత కుల ధృవీకరణ పత్రాలు మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవో జారీ చేసినప్పటికి అమలుకు నోచుకోనందున ఆఉత్తర్వులు అమలు జరిగేలా ఆదేశాలివ్వాలని లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొ న్నారు. ఆమేరకు లోకాయుక్త ఆదేశాలతో ల్యాండ్ అండ్ అడ్మిని స్ట్రేషన్ కమిషనర్ జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులిచ్చినట్లు తెలిపారు.

వైభవంగా శాంతి కళ్యాణం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో టీడీపీ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్ చేస్తున్న మహచండీ యాగం చివరిరోజైన బుధవారం శాంతికళ్యాణం వైభవంగా జరిపారు. లోకకల్యాణార్థం, రానున్న ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీ సాధించి చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి కావాలనే సంకల్పంతో యార్లగడ్డ మహచండీ యాగం చేపట్టారు. గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని టీడీపీ కార్యాలయం ఆవరణలో ఈనెల 7వ తేదీ మహచండీ యాగం ప్రారంభంకాగా నాలుగురోజుల పాటు జరిగిన ఈ క్రతువు బుధవారం శాంతికల్యాణంతో ముగిసింది. బుధవారం వేకువ జామున 4 గంటలకు యార్లగడ్డ వెంకట్రావ్, జ్ఞానేశ్వరి దంపతులు యజ్ఞకులుగా చండీహోమాం, మహాసుదర్శన హోమాం చేసిన అనంతరం నక్షత్రనవగ్రహహోమాం జరిపారు. ఉదయం 6.45 గంటలకు యజ్ఞస్వామి దేవుళ్ళ మణికంఠశర్మ ఆధ్వర్యంలో 30మంది ఋత్విక్కుల వేదమంత్రోచ్చారణ మధ్య ఎర్రటి పట్టువస్త్రంలో గంధపుచెక్క, పంచలోహాలు, కర్పూరం, యాలుకలు తదితర హోమద్రవ్యాలను హోమగుండానికి సమర్పించి మహాపూర్ణాహుతి జరపటంతో యాగక్రతువు పూర్తయ్యింది.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో కేంద్ర మంత్రి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో కేంద్ర ఓడరేవులు షిప్పింగ్ జలమార్గాలు పర్యాటకశాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత కేంద్ర మంత్రి ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలుపోసి, స్వామివారికి జరిపిన విశేష పూజలో పాల్గొన్నారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.

కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి – గుడివాడ : కేంద్ర ప్రభుత్వం రైల్వేలో కూడా న్యూ పెన్షన్ స్కీము తీసుకొచ్చిందని, ఈకొత్త పెన్షన్ వల్ల ఉద్యోగులకు ఎలాంటి మేలు లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొత్త పెన్షన్ విధానం మాకొద్దంటూ గుడివాడ రైల్వే స్టేషన్ ముందు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉద్యోగులు వారి జీతాలు నుంచి అమౌంట్ కట్టుకోకుండానే పాత పెన్షన్ స్కీం ప్రకారం వాళ్లకి నెల నెలా పెన్షన్ వచ్చేది కానీ ఈ న్యూ పెన్షన్ స్కీము ప్రవేశపెట్టిన తర్వాత వాళ్ళు జీతంలోంచి 10 శాతం న్యూ పెన్షన్ స్కీమ్ కి పంపించాలన్నారు. ఆ న్యూ పెన్షన్ స్కీమ్ కి పంపించిన డబ్బులతో పాటుగా కేంద్ర ప్రభుత్వం కొంత రైల్వే సంస్థ కొంత డబ్బులు వేసి అది షేర్ మార్కెట్లో పెడతారన్నారు. కార్యదర్శి ఎస్వీఆడజ ప్రసాద్ రెడ్డి, చైర్మన్ ఆర్ క్రాంతి కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ సిహెచ్ శ్రీనివాసరావు, ట్రెజర్ టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కార్మికుల డిమాండ్స్ డే

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవర్లకు నష్టదాయకమైన హిట్, రన్ కేసు రద్దు చేయాలని, మోటార్ వెహికల్ యాక్ట్‌లో జరిమానాలు, జైలు శిక్ష విధించటంపై, సిగ్నల్ జంపింగ్‌లో విపరీతంగా పెనాల్టీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 106 సెక్షన్ 1, 2 లో ఏడు లక్షల ఫైన్, పది సంవత్సరాల జైలు శిక్ష విధించిండడంపై డ్రైవర్స్ తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. హెచ్పీసీఎల్, బిపిసిఎల్, ఐఓసిఇఎల్, ఆయిల్, గ్యాస్ కాంట్రాక్టు వర్కర్స్‌కి ఇఎస్ఐ, పిఎఫ్‌లో సీలింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్, ఐఓసిఇఎల్ గ్యాస్ కంపెనీ కాంట్రాక్టు వర్కర్స్ దావీదు వెంకట్రావు, హెచ్పీసీఎల్ ఆయిల్ కాంట్రాక్టు వర్కర్స్ ప్రెసిడెంట్ శేఖర్, నాయకులు చెన్నరావు, పిచ్చయ్య, హెచ్పీసీఎల్ ఆయిల్ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సుందరరావు, సెక్రటరీ శేషాగిరి రావు, కోశాధికారి గోవర్ధన్, ఉపాధ్యక్షులు సుబ్బారావు, ఐఓసిఇఎల్ గ్యాస్ కంపెనీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు నాయకులు శ్రీనివాస్, సెక్రటరీ శేషాగిరి, కోశాధికారి జానీ బాషా తదితరులు పాల్గొన్నారు.



పవర్ లిఫ్టింగ్‌లో ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం: జేఎన్టీయూకే పరిధిలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ పోటీల్లో స్థానిక ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీన ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ సూరంపాలెంలో జరిగిన పోటీలలో 2 గోల్డ్, 5 రజిత, 2 కాంస్య పథకాలను, బాలికల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ లో విన్నర్స్ గా, బాలుర విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ లో రనర్స్ గా గెలు పొందారన్నారు. పథకాల సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల హానరి ఛైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, కళాశాల ప్రెసిడెంట్ జి శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు

'సామాజిక భవనాన్ని నిర్మించాలి'

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండల కేంద్రమైన ఎస్సీ కాలనీలో ఎస్సీ సామాజిక భవనం నిర్మించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రెడ్డిగూడెం ప్రధాన సెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాది ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా అసంపూర్ణంగా ఉన్న ఎస్సీ మాదిగ సామాజిక భవనాన్ని ఏర్పాటు చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ నెల 26 నాటికి శంకుస్థాపన చేసి నిర్మాణం మొదలు పెట్టకపోతే రిలే నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు అక్కల రామ్మోహన్ (గాంధీ), ఎం జగదీష్, జక్కుల సుందరం, గోపి, బి.ప్రకాశం, బల్లి డేవిడ్, సిహెచ్ కాంతారావు, విద్యాధరరావు, రంజిత్‌కుమార్, లచ్చారావు, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైకి మురుగునీరు... ప్రజల అవస్థలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక గట్టు వెనుక విద్యాధరపురం ప్రధాన రహదారిలో సిమెంట్ రోడ్డుకు సమీపంలోని రామాలయం, చర్చి సమీపంలో గల డ్రెయిన్లు పొంగి మురుగు నీరు రోడ్డుపైకి చేరిపోయింది. దీంతో ఆ ప్రాంతమంతా చెరువులా తయారైంది. గత 15 రోజులుగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉండటంతో డ్రెయిన్లు పూడిక తీసే నాథుడు లేడు. అంతేగాక పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కువ ప్రాంతం కావటం, కొండపై నివసించే వారు వాడుక నీటితో పాటు చెత్తా చెదారం కొండ పైనుండి క్రింద కాలువల్లోకి చేరుతుంటాయి. దీంతో క్రింద డ్రెయిన్లలో పాతగుడ్డలు, చెత్తా చెదారం కొట్టుకు రావటంతో కాలువల్లో నీరు పారుదల అవరోధం కలుగుతుంది. దీనికితోడు పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉండటంతో కాలువలు తీసేవారు లేరు. దీంతో మురుగునీరు రోడ్డుపైకి చేరటంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. అంతేగాక ఇళ్ళల్లోని చెత్తా చెదారం కూడా రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చేరిపోయి దుర్వాసన వెదజల్లటమే గాక, విపరీతమైన దోమల వ్యాప్తి ఎక్కువైందని స్థానికులు లబోదిబో మంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విఎంసి కార్మికుల సమ్మెను పరిష్కరించి, ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.


సింగ్‌నగర్‌లో పేరుకుపోయిన చెత్త

అస్తవ్యస్తంగా న్యూ రాజరాజేశ్వరిపేట

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెతో న్యూ రాజరాజేశ్వరిపేటలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. డ్రైనేజీలు పైపులు పగిలిపోయి ఊడిపోవడంతో దుర్వాసన వస్తుందని స్థానికులు చెబుతున్నారు. పైపులు పగిలినా అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


విద్యాధరపురంలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నిడమానూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు సంక్రాంతి వేడుకలు బుధవారం ఉదయం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా తొలుత వేడుకలను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఛైర్మన్ ఫరిమి నరేంద్రబాబు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అనేది సంప్రదాయాలు, సహజ సంపదలు కలిగిన రాష్ట్రం అన్నారు. తమ పాఠశాలలో విభిన్న కళాకారులతో గడ్డితో వేసిన గుడిసెలతో, గొడుగల అలంకరణతో వివిధ రకాలైన రంగ వల్లులతో పల్లె వాతావరణాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాలపై ఆసక్తి కల్పించాలనేది తమ ప్రదాన ఉద్దేశమని తెలిపారు. ఇందులో భాగంగానే మన పండుగలు వాటి విశిష్టతను తెలియచేసే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈవేడుకలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరక్టర్లు కడియాల ప్రవీణ్ కుమార్, పరిమి పవన్ చంద్, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజు, ప్రిన్సిపాల్ ఎం.ఎస్. భువనేశ్వరన్, వైస్ ప్రిన్సిపాల్ సంజయ్ భాటియా పాల్గొన్నారు.





శాంసంగ్ గెలాక్సీ రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌కు ముందస్తు రిజర్వేషన్ ప్రారంభించినట్లు శాంసంగ్ మార్కెటింగ్ గ్రూప్ హెడ్ రాజేష్ .కె. ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే శాంసంగ్ గెలాక్సీ పోట్ల పట్ల యువత ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని మార్కెట్లోకి ఎపుడు వస్తుందా అని ఎదరుచూస్తున్నారని తెలిపారు. ఈస్మార్ట్ ఫోన్‌ను ఈనెలాఖరులో ఆవిష్కరించనున్నారని దీనికి సంబంధించి ముందస్తు రిజర్వేషన్ ్రఆరంభించినట్లు తెలిపారు. శాంసంగ్ అవుట్‌లెట్లతో పాటు అన్ని ఎలక్ట్రానిక్ రిటైల్ అవుట్‌లెట్ల ద్వారా రు. 2వేలు చెల్లించి ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. దీని ద్వారా రూ.5 వేలు విలువైన ప్రయోజనం పొందే విధంగా కంపెనీ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం సెక్షన్ పరిధిలో విద్యుత్ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తతంగా విద్యుత్తు తనిఖీలు చేశారు. మైలవరం, పొందుగల, చంద్రగూడెం, పుల్లూరు గ్రామాలలో 36 బృందాలుగా ఏర్పడి గృహ, వాణిజ్య సముదాయాలలో ప్రభుత్వ సర్వీసులను పరిశీలించారు. ఈ సందర్భంగా విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ మొత్తం 3025 సర్వీసులను తనిఖీ చేయగా వాటిలో 248 సర్వీసులో లోడ్ ఎక్కువగా వినియోగిస్తున్నట్లు గుర్తించి, సుమారు రూ.6.30 లక్షలు అపరాధ రుసుము కింద విధించామన్నారు. విద్యుత్ సౌర్యం సామాజిక నేరమని విద్యుత్ సౌర్యానికి పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మైలవరం ఇంజమూరి సుధాకర్, బి నవీన్ కుమార్, జి రమేష్‌బాబు పాల్గొన్నారు.

మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-విస్సన్నపేట: మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు విస్సన్నపేట మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం ఎంపీడీవో ఎస్ వెంకటరమణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్, సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు, ఎంఈఓ సుధాకర్, పీడీలు రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి:** వత్సవాయిలో ఆటల పోటీలను ఎంపీపీ కొలుసు రమాదేవి, జడ్పీటిసి ఏసుపోగు దేవమని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలికపోక వెంకటేశ్వరరావు, సర్పంచ్ భూక్య సీతమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు రంగశెట్టి ముక్తేశ్వరావు, పాఠశాల విద్యాశాఖ ఛైర్మన్ రోజా పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెంలో పోటీలను జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ-1 చాట్ల రాబర్ట్, సర్పంచి మల్లాది రాణి, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో బి.విష్ణుప్రసాద్, పంచాయతీ కార్యదర్శి డా. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు:** జుజ్జూరు కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను ఎంపిపి కోటేరు శ్రీలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షహనాజ్ బేగం, సర్పంచ్ రమావత్ కోటి, ఉప సర్పంచ్ పసుపులేటి సాయి, సొసైటీ అధ్యక్షులు పూల రాంబాబు, ఎంఈవో కెనడి పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని వైసిపి నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్ ప్రారంభించారు. కొండపల్లి మున్సిపాలిటీ డిఎవి స్కూల్లో కోటికలపూడి, కొండపల్లి మధ్య క్రికెట్ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పాల్గొన్నారు.


వత్సవాయిలో...


ఇబ్రహీంపట్నంలో...


విస్సన్నపేటలో...

మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం నారాయణ హైస్కూల్లో ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ముప్పిడి నాగేశ్వరరెడ్డి పదో తరగతి మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేసిన ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.